RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 249 వెల - రూ 5:00
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

శుక్రవారం 13, జనవరి 2023


Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## 10 రోజుల్లో 164 కోట్లు కట్టండి..

**ఆప్‌కు డీఐపీ విభాగం నోటీసు**
**లేకుంటే ఆస్తులను జప్తు చేస్తాం**
**ఎల్జీ సక్సేనా ఆదేశాలతో చర్యలు**



**న్యూఢిల్లీ, జనవరి 12:** ఢిల్లీ ప్రభుత్వం, లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్జీ) మధ్య వివాదం మరో స్థాయికి చేరింది. ప్రభుత్వ ప్రకటనల ముసుగులో రాజకీయ ప్రకటనలను ప్రచారం చేసుకున్నారన్న అభియోగాలతో ఢిల్లీ అధికార ఆమ్ ఆద్మీ పార్టీని రూ.164 కోట్లు కట్టాలని డైరెక్టరేట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిసిటీ (డీఐపీ) విభాగం ఆప్‌కు రికవరీ నోటీసు జారీ చేసింది. ఎల్జీ సక్సేనా ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టింది. 2017 మార్చి 31 వరకు రాజకీయ ప్రకటనలకు ఆప్ రూ.99.31 కోట్ల ప్రభుత్వ నిధులు వినియోగించిందని, దానికి రూ.64.31 కోట్ల జరిమానా కలుపుకొని మొత్తం రూ.163.62 కోట్లు 10 రోజుల్లోగా చెల్లించాలని నోటీసులో పేర్కొన్నది.



# విద్వేశాలతో విడదీస్తే...
# తాలిబన్ల రాజ్యమే...

- ◆ కేంద్ర అసమర్థ విధానాలతో అభివృద్ధికి అడ్డంకి
- ◆ యువత ఆలోచించి.. సమగ్ర చర్చచేయాలి
- ◆ తెలంగాణ ఏర్పడ్డతరవాత ఎంతో ప్రగతి సాధించాం
- ◆ మానుకోటకు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల
- ◆ జిల్లాలోని మున్సిపాలిటీలకు నిధులు మంజూరు
- ◆ మానుకోట పర్యటనలో సిఎం కెసిఆర్

**మహబూబాబాద్,జనవరి12(ప్రజామంటలు):** కేంద్రం అసమర్థ విధానాలతో ఎంతో నష్టపోతున్నామని సీఎం కేసీఆర్ అన్నారు. కేంద్రం తీరుతో జీఎస్డీపీ వెనుకబడిందన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డ తరవాత ఎంతో ప్రగతి సాధిస్తున్నా కేంద్రం తీరు అభివృద్ధికి ఆటంకంగా మారిందని మండిపడ్డారు. ప్రజలు ముఖ్యంగా యువత ఆలోచన చేయాలన్నారు. మనచుట్టూ ఏం జరుగుతుందో గమనించాలన్నారు. మహబూబాబాద్ బహిరంగ సభలో మాట్లాడిన కేసీఆర్.. దేశ అభివృద్ధిపై యువకులు చర్చించాలన్నారు. యువకులు ముందుకు వస్తేనే దేశం బాగుపడుతుందన్నారు. కృష్ణా ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని వ్యాఖ్యనించారు. 20 ఏండ్లు గడిచినా కృష్ణా ట్రిబ్యునల్ తీర్పులు రావటం లేదని ఆరోపించారు. జిల్లా కేంద్రమైన మానుకోటలో కొత్తగా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని,జిల్లా కలెక్టరేట్‌ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. మహబూబాబాద్ గతంలో

మిగతా... 2లో

## కెసిఆర్ పాలన అద్భుతం

- మానుకోటకు నీళ్లు పారించిన భగీరథుడు
- ఒకప్పటి మానుకోటకు..నేటి మానుకోటకు ఎంతో తేడా
- కెసిఆర్ సభలో మంత్రి ఎర్రబెల్లి ప్రశంసలు
- కలెక్టరేట్ నిర్మాణం అద్భుతమన్న సిఎస్ శాంతికుమారి



**మహబూబాబాద్,జనవరి12(ప్రజామంటలు):** జిల్లాకు సీఎం కేసీఆర్ వస్తే కన్న తల్లిదండ్రులు వచ్చినట్లు అనిపిస్తుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఎడారి లాంటి ప్రాంతాల్లో నీరు పారిస్తున్న భగీరథుడు కేసీఆర్ అని సీఎంపై ప్రశంసలు కురిపించారు. ఒకప్పుడు తండాలు, గ్రామాల్లో బిందెలు నెత్తి మీద పెట్టుకుని నీళ్లు మోసుకునే వాళ్లమని.. ఇప్పుడు బిందెలతో క్యూలు కట్టే రోజులు పోయాయని అన్నారు. కేసీఆర్ నిర్ణయం వల్ల ప్రస్తుతం ప్రతి ఇంట్లో నల్లా కనెక్షన్లు ఉన్నాయని చెప్పారు. తండాల అభివృద్ధి కోసం వాటిని గ్రామ పంచాయితీలుగా మార్చారని చెప్పారు. 40 ఏళ్లుగా తాను మహబూబాబాద్ లోనే ఉన్నానని.. అప్పట్లో వ్యవసా...

మిగతా... 2లో



## దద్దమ్మ పాలనను గద్దె దించాల్సిందే...

- ◆ ఖమ్మం నుంచే యుద్ధభేరీ
- ◆ కేంద్రం విధానాలు దేశానికి వినాశకరం
- ◆ ఏళ్లు గడుస్తున్నా రాష్ట్రాల నీటి సమస్యలు తెగవ్
- ◆ దేశంలో సాగునీటి వినయోగంలో పూర్తి నిర్లక్ష్యం
- ◆ ఢిల్లీలో తాగునీటి సమస్యను కూడా పరిష్కరించలేరు
- ◆ కేందరం వల్ల తెలంగాణకు 3లక్షలకోట్లు నష్టం
- ◆ దద్దమ్మ పాలనను గద్దె దించుదాం అని పిలుపు
- ◆ కొత్తగూడెం సభలో మరోమారు బిజెపిని ఏకి పారేసిన కెసిఆర్

**భద్రాద్రి కొత్తగూడెం,జనవరి12(ప్రజామంటలు):** ఖమ్మం నుంచే యుద్ధభేరీ మోగిస్తున్నాం. దద్దమ్మ పాలనను గద్దె దించాల్సిందే. నీటి తగవులను కూడా పరిష్కరించలేని అర్భకులు..అంటూ కెసిఆర్ కేంద్రంలోని మోడీ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. రాష్టాలమధ్య నదీ వివాదాల సమస్యల పరిష్కారంలో కేంద్రం అనుసరిస్తున్న విధానాలను సీఎం కేసీఆర్ తూర్పారాబట్టారు. దేశంలో నీటి యుద్ధాలు జరుగుతున్నా పట్టించుకోకుండా ఉంటారా అని అన్నారు. కావేరి నదిపై తమిళనాడు, కర్ణాటక కొట్లాడుకుంటున్నాయి. బియాస్ నది గురించి పంజాబ్, హర్యానా, రాజస్థాన్ కొట్లాడుకుంటున్నయ్. ఎందుకీ

మిగతా... 2లో



## మానుకోటలో బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

- ◆ సమీకృత కలెక్టరేట్ కూడా ప్రారంభోత్సవం
- ◆ వేదోక్తంగా పూజలు చేసి ప్రారంభించిన కెసిఆర్
- ◆ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు

**మహబూబాబాద్,జనవరి12(ప్రజామంటలు):** మానుకోట జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని వేదపండితుల పూజలు, ఆశర్వచనాల మధ్య సీఎం కేసీఆర్ ప్రారంభించారు. అనంతరం పార్టీ అధ్యక్ష సీటులో ఎంపి మాలోత్ కవితను కూర్చోబెట్టిన కెసిఆర్ ఆశిస్సులు అందించారు. కేసీఆర్ రాక సందర్భంగా మానుకోట పట్టణాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. రోడ్ల వెంట మొక్కలు నాటి ట్రీగార్డులు ఏర్పాటు చేశారు. డివైడర్లు, గోడలకు రంగులు వేశారు. ఆఫీసర్లు రేయింబవళ్లు శ్రమించి పనులు చేయించారు. అదనపు సిబ్బందిని కేటాయించి వీధుల్ని శుభ్రం చేయించారు. పోలీసులు 1600 మందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.వీధులన్నీ గులాబీ పతాకలతో రెపరెపలాడాయి. జిల్లా కేంద్రమైన మానుకోటలో కొత్తగా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన పూజల్లో పాల్గొన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ కవితను కుర్చీలో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు శంకర్‌నాయక్, రాజయ్య, గండ్ర వెంకటరమణారెడ్డి,ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, కడియం శ్రీహరి పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అంతకుముందు మహబూబాబాద్ చేరుకున్న సీఎం కేసీఆర్‌కు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మహబూబాబాద్

మిగతా... 2లో

## స్వామి వివేకానంద స్ఫూర్తిని యువత అలవర్చుకోవాలి

**- సంక్షేమ శాఖల మంత్రి ఈశ్వర్**

రామ కిష్టయ్య సంగన భట్ల...

**ధర్మపురి జనవరి 12 (ప్రజా మంటలు) :** నేటి యువత యుగ పురుషుడు స్వామి వివేకానంద స్ఫూర్తిని అలవర్చుకొని, జీవితంలో ఉక్కు సంకల్పంతో లక్ష్య సాధన కోసం కఅషి చేసి విజయం సాధించాలని రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఎల్ ఎం కొప్పుల ట్రస్ట్ సహకారంతో చేపట్టిన నియోజకవర్గ స్థాయి ఎమ్మెల్యే రోలింగ్ క్రికెట్ కప్ టోర్నమెంట్ ను మంత్రి కొప్పుల ఈశ్వర్ లాంఛనంగా ప్రారంభించారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఎల్ ఎం కొప్పుల ట్రస్ట్ సహకారం తో చేపట్టిన నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన 3వ సారి ప్రారంభించారు.

ఈసందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గననున్న152 టీంల సభ్యులకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ 50 రోజుల పాటు కొనసాగే క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గనే క్రీడాకారులు సోదరభావం, సమన్వయంతో టైటిల్ సాధనకు కఅషి చేయాలని కోరారు. ధర్మపురిలో గురువారం సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పలు కార్యక్రమాలలో పాల్గన్నారు. ఆయన పెద్దపెల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్



నేత, జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత లతో కలిసి పలు శంకుస్థాపన లు, ప్రారంభోత్సవాలు జరిపారు. మొదట ఆయన చింతామణి చెరువు సమీపంలోని పుట్ట బంగారం స్థలం వద్ద ఎస్ డి ఎఫ్ 15 లక్షల నిధులతో నిర్మించనున్న ఆర్చ్, సాలహారం, కాంపౌండ్ వాల్‌కు శంకుస్థాపన జరిపారు. అనంతరం బస్ స్టేషన్ సమీపంలో

మిగతా... 2లో




## రంగంలోకి ఠాక్రే...

- అందరితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నా
- అసంతృప్తి వీడి పార్టీకోసం అంతా పనిచేయాలి
- కాంగ్రెస్ కొత్త ఇన్‌ఛార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే వెల్లడి

**హైదరాబాద్,జనవరి12(ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నేతలతో మాట్లాడి వారి ఆలోచనలు తెలుసుకున్నానని రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మానిక్ రావ్ ఠాక్రే అన్నారు. నేతల మధ్య అసంతృప్తి తొలగిపోయిందని చెప్పారు. పార్టీ పటిష్టత కోసం పనిచేస్తామని వారంతా చేతిలో చేయి వేసి చెప్పారని ఠాక్రే వెల్లడించారు. ఏఐసీసీ ఆదేశాలకు అనుగుణంగా హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర సాగుతుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా రెండు నెలల పాటు ఈ యాత్ర కొనసాగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని అన్నారు. విభేదాలు పక్కనపెట్టి కలసి సాగాలన్నారు. గాంధీభవన్‌లో

## ప్రజానాడి






## సంక్రాంతి రద్దీ...

- పల్లెబాట పట్టిన పట్టణ ప్రజలు
- ప్రయాణికులతో ప్రత్యేక బస్సులు కిటకిట
- బస్టాండ్లలో పెరుగుతున్న రద్దీ

**హైదరాబాద్,జనవరి12(ప్రజామంటలు):** ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడిపిన్నా, పండగకు వెళ్లాలనుకున్న వారికి పడిగాపులు తప్పడం లేదు. వివిధ రూట్లలో బస్సులు సరిపోక ప్రయాణికులు బస్టాండ్లలో పిల్లాపాపలతో ఎదురు చూస్తున్నారు. గతంతో పోలిస్తే సరిపడా బస్సులను ఆర్టీసీ అందుబాటులోకి తీసుకుని...

మిగతా... 2లో



## సంక్రాంతి కానుకగా వందేభారత్

- 15న వర్చువల్‌గా ప్రారంభించనున్న మోడీ

**హైదరాబాద్,జనవరి12(ప్రజామంటలు):** తెలుగు రాష్ట్ర ప్రజలకు కేంద్రం సంక్రాంతి కానుక అందించింది. వందే భారత్ రైలును నాలుగు రోజుల ముందే అందుబాటులోకి తీసుకుని రానుంది. ప్రధాని మోడీ నేరుగా వచ్చి 19న ప్రారంభించాల్సి ఉండగా ప్రధాని మోడీ పర్యట రద్దయ్యింది. సికింద్రాబాద్ -విశాఖపట్టణం మధ్య నడిచే 'వందే భారత్ ఎక్స్ ప్రెస్' ను ఈనెల15వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్‌గా ప్రారంభించ నున్నారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ లో జరిగే ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్,జి.కిషన్ రెడ్డి పాల్గొన నున్నారు. 15న ఉదయం 10

మిగతా... 2లో



## తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టండి

- ఐటి రంగాన్ని వరంగల్‌కు విస్తరించండి
- టాటా ఛైర్మన్ చంద్రశేఖరన్‌ను కోరిన కెటిఆర్
- స్టీల్ ఫ్యాక్టరీ పెట్టాలని జిందాల్‌కు వినతి

**ముంబై,జనవరి12(ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వ్యాపార అనుకూల పరిస్థితులు, అవకాశాలను దృష్టిలో ఉంచుకొని టాటా గ్రూపు వివిధ రంగాల్లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని మంత్రికెటిఆర్ కోరారు. టాటా గ్రూపు వివిధ రంగాల్లో చేపట్టనున్న విస్తరణ ప్రణాళికలో తెలంగాణ రాష్టానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా చంద్రశేఖరన్‌ను కేటీఆర్ కోరారు. తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్.. గురువారం ముంబైలో పర్యటించారు. ముంబై పర్యటనలో భాగంగా పలువురు పారిశ్రామిక దిగ్గజాలతో కేటీఆర్ సమావేశ మయ్యారు. టాటా కార్పోరేట్ కేంద్ర కార్యాలయం బాంబే

మిగతా... 2లో



## స్వామి వివేకానంద స్ఫూర్తిని యువత అలవర్చుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎస్ డి ఎఫ్ 10లక్షల నిధులతో చేపట్టిన గాంధీ చౌక్ సుందరీ కరణ, ఫౌంటెన్‌ను ప్రారంభించి, నూతన గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

కరీంనగర్ డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తమ్మ, వైస్ చైర్మన్ రామయ్య, ఎంపీపీ చిట్టిబాబు జెడ్పీటీసీలు అరుణ, రాజేందర్, రైతు సమన్వయ కమిటీ చైర్మన్ భీమయ్య, దేవస్థానం ఈఓ శ్రీనివాస్, పునరుద్ధరణ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, క్రీడాకారులు, నిర్వాహకులు పాల్గొన్నారు.






శాతవాహన హై స్కూల్‌లో విద్యార్థులు ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించారు, విద్యార్థులు పాఠశాల ఆవరణలో రంగు రంగుల ముగ్గులతో పండగ వాతావరణాన్ని తలపించారు. విద్యార్థులకు, ప్రధానాచార్యులు శ్రీపాద సాం సుందర్ ఆధ్వర్యంలో, ఉపాధ్యాయ వర్గంలోని బి.అను శ్రీ,,ఆర్ దివ్య, టి.హారిక, పి.దివ్య,ప్రియాంక, అనూష, ముస్కాన్, సుమన్ రెడ్డి, నవీన్, రషీద్,నవీన్ కుమార్, రమేష్ లు సహకరించారు.




# విద్వేశాలతో విడదీస్తే... తాలిబన్ల రాజ్యమే...

మొదటి పేజీ తరువాయి..

చాలా వెనుకబడ్డ ప్రాంతం అని, ఇప్పుడు జిల్లా అయ్యాక అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ కీలక ప్రకటన చేశారు. జిల్లాకు కొత్తగా ఇంజినీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేస్తామని హామీఇచ్చారు. వచ్చే విద్యా సంవత్సరం నుండే అందుబాటులోకి తెచ్చేలా చూస్తామన్నారు. తెలంగాణ వచ్చాకా చాలా పనులు చేసుకున్నాం. చాలా జిల్లాల్లో కొత్త కలెక్టరేట్లు కట్టుకున్నాం. ఇప్పుడు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కలెక్టరేట్ ప్రజాసమస్యలు తీర్చే కార్యాలయంగా మారాలి. తెలంగాణ రాకముందు 3, 4 వైద్య కళాశాలలు ఉండేవి. రాష్ట్రం ఏర్పడ్డాక అనేక కొత్త వైద్య కళాశాలలను తెచ్చుకున్నాం. మహబూబాబాద్‌కు ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజ్ మంజూరు చేస్తున్నాం. వచ్చే విద్యా సంవత్సరం నుండే అందుబాటులోకి తెచ్చేలా చూస్తాం' అని సీఎం పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లాలోని అనేక తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చినట్లు సీఎం చెప్పారు. ప్రతీ గ్రామ పంచాయతీకి రూ. 10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. దీంతో పాటు మహబూబాబాద్ పట్టణానికి రూ. 50 కోట్లు, తొర్రూరు, మరిపెడ, డోర్నకల్‌కు రూ. 25 కోట్లు చొప్పున సీఎం ప్రత్యేక నిధి నుండి మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. మంజూరు చేసిన నిధుల్లోని ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా వినియోగించాలని స్థానిక మంత్రి, ఎమ్మెల్యేలకు సీఎం సూచించారు. కలెక్టర్ కూడా శ్రద్ధ పెట్టి నిధులను సక్రమంగా వినియోగించాలన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మహబూబాబాద్ ప్రాంతానికి వచ్చా. అప్పుడు ఇక్కడ చాలా దారుణమైన కరువు పరిస్థితులు ఉండేవి. కండ్లకు నీళ్లు పెట్టుకుని ఏడ్చిన. పక్కన కృష్ణమ్మ ఉన్నా.. ఫలితమేమీ లేకపాయె. తుంగతుర్తి, వర్ధన్నపేట, పాలకుర్తి ప్రాంతాలు తిరిగినప్పుడు అక్కడ సగం గీకిన కాలువలు చూసి ఈ జన్మలో నీళ్లు రావు అని చాలా బాధపడ్డా. ఏటూరునాగారం వచ్చినప్పుడల్లా.. చిల్లర డబ్బులు వేసి తల్లీ గోదావరి మా నేలమీదకు ఎప్పుడొస్తావు, మా కరువు ఎప్పుడు తీరుస్తావు అంటూ దండం పెట్టుకునేవాడిని. తెలంగాణ వస్తే బంగారు మీసాలు చేయిస్తా అని ఐనవోలు స్వామికి మొక్కుకున్నా. స్వామి దయ, మీరు చేసిన ఉద్యమం, మానుకోట రాళ్ల బలం అన్నీ కలిసి ఇప్పుడు అద్భుత రాష్ట్రం సాకారమైందని సీఎం కెసిఆర్ సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, వేముల ప్రశాంత రెడ్డి, ఎంపీ మాలోత్ కవిత,పల్లా రాజేశ్వర్ రెడ్డి, కడియం శ్రీహరి జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. మరో వైపు సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లాలో ప్రతిపక్ష నేతలను రాత్రి నుంచి ముందస్తు అరెస్ట్ చేశారు.

# తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టండి

మొదటి పేజీ తరువాయి..

హౌస్‌లో టాటా గ్రూప్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో మంత్రి కేటీఆర్ సమావేశమై వివిధ వ్యాపార వాణిజ్య అవకాశాలపై చర్చించారు. సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పారిశ్రామిక అభివృద్ధి, తమ ప్రభుత్వం అమలుచేస్తున్న అత్యుత్తమ పారిశ్రామిక విధానాలపై మంత్రి కేటీఆర్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో టాటా గ్రూపు కార్యకలాపాలను మరింతగా విస్తరించేందుకు ఉన్న అవకాశాలను ఆయా రంగాల వారీగా వివరించారు. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగంలో హైదరాబాద్ కేంద్రంగా టాటా గ్రూప్ అద్భుతమైన ప్రగతి సాధిస్తుందని కేటీఆర్ తెలిపారు. టీసీఎస్ కార్యకలాపాలను వరంగల్‌కు విస్తరించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని కోరారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో భారీ ప్రణాళికలతో టాటా గ్రూప్ ముందుకు పోతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని ఎలక్ట్రానిక్స్ పెట్టుబడుల అనుకూల వాతావరణాన్ని వివరించిన కేటీఆర్, ఈ రంగంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. విమానయాన రంగంలో టాటా సంస్థ మంచి పురోగతి సాగిస్తున్న నేపథ్యంలో.. హైదరాబాద్‌లో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కేటీఆర్ కోరారు. తెలంగాణలోని వివిధ రంగాల్లో తమ సంస్థ పెద్ద ఎత్తున కార్యకలాపాలను నిర్వహిస్తున్నదని తెలిపిన టాటా చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్, రాష్ట్రంలో తమ కార్యకలాపాలు కొనసాగుతున్న తీరుపట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యాపార నిర్వహణ అత్యంత సులువుగా ఉంటుందని తమ సంస్థ అనుభవం నిరూపించిందని చంద్రశేఖరన్ తెలిపారు. భవిష్యత్తులో టాటా కార్యకలాపాల విస్తరణలో కచ్చితంగా తెలంగాణకు కీలకమైన స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. దేశ ఆర్థిక పురోగతి, అంతర్జాతీయ వ్యాపార వాణిజ్య పరిస్థితులు, వివిధ రంగాల్లో ఉన్న పెట్టుబడి అవకాశాల వంటి అనేక ఇతర అంశాలు ఇరువురి మధ్య చర్చకు వచ్చాయి. మరో ప్రముఖ పారిశ్రామిక సంస్థ జేఎస్‌డబ్ల్యూ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జన్ జిందాల్‌తో ఆ సంస్థ




కేంద్ర కార్యాలయంలో మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. జేఎస్‌డబ్ల్యూ సంస్థకు స్టీల్, సిమెంట్ వంటి రంగాల్లో ఉన్న అపార అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ రంగాల్లో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని జిందాల్‌ను కేటీఆర్ కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని, అక్కడ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు సేయిల్ సంసిద్ధత వ్యక్తం చేసిన విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. బయ్యారంతో పాటు పక్కనే ఉన్న చత్తీస్‌ఘడ్‌లో ఉన్న ఇనుప ఖనిజం నిల్వలను దృష్టిలో ఉంచుకొని అక్కడ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందని కేటీఆర్ వివరించారు. జేఎస్‌డబ్ల్యూ వంటి ప్రతిష్టాత్మక సంస్థ బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకువస్తే, అన్ని రకాల సహాయ సహకారాలను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని కేటీఆర్ హామీ ఇచ్చారు. జిందాల్ గ్రూప్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న విద్య, క్రీడారంగం వంటి ఇతర రంగాల్లోనూ పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని జిందాల్‌ను కేటీఆర్ కోరారు. తెలంగాణ ప్రభుత్వం పాలసీల గురించి తమకు అవగాహన ఉన్నదన్న సజ్జన్ జిందాల్, కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం సాధిస్తున్న ప్రగతి, పెట్టుబడుల విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. అనంతరం హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సంజీవ్ మెహతాతో కేటీఆర్ సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో ఎఫ్ఎంసీజీ రంగంలో ఉన్న పెట్టుబడి అవకాశాలను వివరించారు. రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయంతో పాటు అనేక ఇతర ఆర్థిక సూచీలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, ఆయా రంగాల్లో ప్రజల కొనుగోలు శక్తి పెరిగిన నేపథ్యంలో తెలంగాణను పెట్టుబడుల గమ్యస్థానంగా ఎంచుకునేందుకు ఇదే సరైన అవకాశమని కేటీఆర్ తెలిపారు. ఈ రంగంలో ఇతర సంస్థలు పెద్ద ఎత్తున కార్యకలాపాలు నిర్వహిస్తున్న విషయాన్ని కూడా ప్రస్తావించారు. పామ్ ఆయిల్ ఉత్పత్తి కోసం ఒక బృహత్తర లక్ష్యాన్ని ఎంచుకున్న తెలంగాణ ప్రభుత్వం, ఆ దిశగా రైతులను చైతన్యపరిచి ప్రోత్సహిస్తోందని తెలిపారు. వంట నూనెల ఉత్పత్తి కోసం హిందుస్థాన్ యూనిలీవర్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమన్నారు కేటీఆర్. ఆ తరువాత ఆర్‌పీజీ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ అనంత్ గోయంకాతోనూ మంత్రి కేటీఆర్ సమావేశమై, పెట్టుబడులు, రాష్ట్ర ప్రగతిపై చర్చించారు.

## సంక్రాంతి రద్దీ...

మొదటి పేజీ తరువాయి..

వచ్చింది. అయినా నగరం నుంచి జిల్లాలకు వెళ్లేవారు ఆర్టీసీ బస్సులను ఆశ్రయించడంతో బస్టాండ్లలో రద్దీ కనిపిస్తోంది. ఇప్పటి నుంచే జిల్లాల్లో సంక్రాంతి సందడి నెలకొంది. పల్లెల నుంచి పట్టణానికి వచ్చిన వలస కూలీలు, పాఠశాలలకు సెలవులు ప్రకటించటంతో హాస్టళ్లలో ఉండే విద్యార్థులు సంక్రాంతిని పండుగకు తమ తమ సొంతూళ్లకు పయనమవుతున్నారు. ఉపాధ్యాయులు కూడా తమ కుటుంబ సభ్యులతో కలిసి పుట్టిన ఊళ్లలో ఈ సంక్రాంతి సెలవుల్లో సరదాగా గడిపేందుకు సిద్ధమయ్యారు. దీంతో ఆర్టీసీ బస్సులు జనంతో కిటకిటలాడుతోంది. బస్సుల్లో ఖాళీ లేక ప్రయాణికులు వేరే బస్సుల కోసం బస్టాండ్ వేచి ఉంటున్నారు. ఆర్టీసీ సంస్థ కూడా పండుగను దృష్టిలో ఉంచుకొని హైదరాబాద్ ఇతరత్రా ప్రాంతాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఉన్న బస్సులను ప్రత్యేక ట్రిప్పులుగా నడుపుతున్నామని ఆర్టీసీ అధికారులు చెప్పారు. ఇకపోతే సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ నగరవాసులు గ్రామాల బాట పట్టారు. సంక్రాంతిని సొంతూళ్లలో జరుపుకునేందుకు సొంతవాహనాల్లో బయలుదేరారు. స్కూళ్లకు సెలవులు ప్రకటించడంతో అంతా గ్రామాలబాట పట్టారు.

దీంతో హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ పెరిగింది. విజయవాడ వైపు వెళ్లే వాహనాల కారణంగా పతంగి టోల్‌గేట్ వద్ద రద్దీ నెల కొంది. సంక్రాంతి సెలవులు రావడంతో ఊళ్లకు వెళ్లే వారితో వాహనాల రద్దీ పెరిగింది. హైదరాబాద్‌లో స్థిరపడ్డ ఆంధ్రా ప్రాంత వాసులు మొత్తం ఈ టోల్‌గేట్ మీదుగానే వెళ్లాలి. దీంతో రహదారిపై వాహనాల రద్దీ పెరిగింది. శుక్రవారం నుంచి సంక్రాంతి పండుగ సెలవులు ఇవ్వడం, శనివారం రెండో శనివారం సెలవు కావడంతో ఇక పండుగకు సొంత ఊళ్ళకు పెద్దఎత్తున సొంత వాహనాల్లో తరలి వెళుతు న్నారు. సంక్రాంతి పండగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు కిటకిటలాడు తున్నాయి. తెలంగాణ జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు నడుపు తున్నట్లు టీఎస్ ఆర్టీసీ పేర్కొంది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన అయితే జనసంద్రమవుతోంది. బెర్త్ రిజర్వేషనలు ఎప్పుడో పూర్తయ్యాయి. దీంతో జనరల్ బోగీలోకి వెళ్లేందుకు ప్రయాణికులు సర్కస్ ఫీట్లు చేస్తున్నారు.

ఎంజీబీఎస్, జేబీఎస్ బస్టాండ్ల నుంచి ప్రత్యేక బస్సులు జిల్లాలకు వెళ్లినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. రద్దీ నేపథ్యంలో మరిన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటు నట్లు అధికారులు తెలిపారు.

# కెసిఆర్ పాలన అద్భుతం

మొదటి పేజీ తరువాయి..

నీళ్లు ఉండేవి కాదని ఎర్రబెల్లి చెప్పారు. ఎడారిలాంటి ప్రాంతాల్లో.. కేసీఆర్ దయవల్ల ఎండాకాలంలో కూడా చెరువుల్లో నీళ్లు పారుతున్నాయని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా గోదావరి, కృష్ణా జలాలను ఫిల్టర్ చేసి జనం దాహార్తిని తీరుస్తున్నారని చెప్పారు. మహబూబాబాద్ సభలో మంత్రిఎర్రబెల్లి మాట్లాడారు. అంతకుముందు సీఎం కేసీఆర్ హయాంలో రాష్ట్రం ప్రగతిపథంలో దూసుకుపోతోందని కొత్త సీఎస్ శాంతి కుమారి అన్నారు. మహబూబాబాద్ కలెక్టరేట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె తొలి ప్రసంగంలో ముఖ్యమంత్రిపై ప్రశంసల జల్లు కురిపించారు. గతంలో ప్రభుత్వ ఆఫీసులకు వస్తే జనం కూర్చునేందుకు కూడా అవస్థలు పడేవారని, కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయిందని అన్నారు. కొత్త కలెక్టరేట్ బిల్డింగులు చూస్తే ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్సా లేక ఇంద్రభవనమా అన్న అనుమానం కలుగుతోందని చెప్పారు. ఇలాంటి భవనాలు అందుబాటులోకి తెచ్చిన కేసీఆర్‌కు శాంతికుమారి కృతజ్ఞతలు చెప్పారు. రాష్ట్రం ఏర్పడే నాటికి ప్రభుత్వ ఆదాయం రూ.63వేల కోట్లుగా మాత్రమే ఉండేదని, ఇప్పుడు అది 3 రెట్లు పెరిగి లక్షా 80 కోట్లకు చేరిందని శాంతి కుమారి చెప్పారు. ముఖ్యమంత్రి ఆ నిధులతో ప్రపంచం ఆశ్చర్యపోయే గొప్ప కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. పాలనా సంస్కరణలతో 33 కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడంతో పాటు ఉద్యోగులకు సకల వసతులు కల్పించారని ప్రశంసించారు.

ప్రజారంజక పాలన అందిస్తున్న కేసీఆర్ భవిష్యత్తులోనూ వాటిని కొనసాగించాలని ఆకాంక్షించారు. అధికార యంత్రాంగం అంతా చిత్తశుద్ధితో పని చేసే ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

# దద్దమ్మ పాలనను గద్దె దించాల్సిందే...

మొదటి పేజీ తరువాయి..

కొట్లాట దేశంలో నీటి లభ్యతలేకనా అని ప్రశ్నించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో కలెక్టరేట్‌ను ప్రారంభించిన అనంతరం జరిగిన బహిరంగ సభలో కెసిఆర్ పాల్గొని మాట్లాడారు. ఈ పరిస్థితి పోయి దేశాన్ని దార్శనికంగా ముందుకు తీసుకుని వెళ్లే ప్రభుత్వాలు రావాలన్నారు. దేశాన్ని రక్షించుకునేందుకు ఖమ్మం నుంచి శంఖారావాన్ని పూరించనున్నట్లు బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావు ప్రకటించారు.

'ఎనిమిది సంవత్సరాల కిందట ఇప్పుడున్న పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. మన జీడీపీ 11లక్షల కోట్లకు పెంచుకున్నం. తెలంగాణ పని చేసినట్లు కేంద్రం పనిచేస్తే జీడీపీ 14లక్షల కోట్లు ఉండేది. కానీ, కేంద్రం అసమర్థ విధానాలు, దుర్మార్గపూరితమైన విధానాల వల్ల తెలంగాణ కేంద్రం రూ.3లక్షల కోట్లు నష్టపోయింది. ఒక రాష్ట్రం 3లక్షల ప్రభుత్వ విధానాల వల్ల, పలికిమాలిన చెత్తతో కూడిన వాటర్ పాలసీలతో రాష్ట్రాలకు రాష్ట్రాలకు జుట్లు ముడేసి తగువులు పెట్టి.. ఢిల్లీ పెద్దలు అనాటి నుంచి ఇదే పద్ధతిలో ప్రేక్షకపాత్ర వహిస్తున్నారని కేసీఆర్ మండిపడ్డారు. రాష్ట్రంలో కృష్ణా జలాల వివాదాన్ని పరిష్కరించిం చేందుకు ట్రిబ్యునల్ వేసినా ఇప్పటి వరకు అతీగతి లేదని అన్నారు. 20 ఏళ్లుగా వాదనలే జరుగకపోతే.. తీర్పులు ఎప్పుడు రావాలి కేటాయింపులు ఎప్పుడు జరిగాలి? డిజైన్లు ఎన్నడు కావాలి? అనుమతులు ఎప్పుడు రావాలి ప్రాజెక్టుల నిర్మాణం ఎన్నుడు పూర్తి కావాలి? నీళ్లు ఎన్నడు రావాలి? ఇదేనా భారతదేశం 50వేల టీఎంసీల నీరు సముద్రం పాలైతే దేశంలో మంచినీళ్లకు గతి ఉండదా 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో మంచినీళ్లు ఇచ్చే శక్తి లేకుండా పోయిందా? దేశానికి. దీనికి కారణం దుర్మార్గ పూరితమైన చేతగాని దద్దమ్మల నీటి పాలసీలు కారణం' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.



కోట్లు నష్టపోతే దేశమంతా ఎంత నష్టపోయి ఉంటుందని ప్రశ్నించారు. ప్రగతిశీల విధానంతో అందరు ప్రజలంతా మావాళ్లే అనుకొని.. అందరినీ కడుపులో పెట్టకొని కాపాడేది గొప్ప పార్టీ, గొప్ప ప్రభుత్వం అవుతుందని కానీ.. ప్రజలను విడదీసి, మతచిచ్చుపెట్టి, కులాల కుంపట్లు పెట్టి, ద్వేషం రగిలిస్తే.. తద్వారా మొలకెత్తే విషవృక్షాలు ఎవరిని దహించి వేస్తాయో ఆలోచించారా అని ప్రశ్నించారు. దేశం అశాంతికి లోనైతే.. మనం తాలిబన్లలాగా తయారైతే.. పెట్టుబడులు వస్తాయా? ఉద్యోగాలు ఉంటయా? ఉన్న పరిశ్రమలు నిలబడి ఉంటాయా? కర్ఫ్యూలు, లాఠీచార్జీ, ఫైరిరగ్‌లాంటి వాతావరణం వస్తే ఎంత భ్రష్టుపట్టి పోతుంది సమాజం గుర్తించారా అని కేంద్రాన్ని నిలదీశారు. దేశాన్ని ఎలాంటి వక్రమార్గంలో పెట్టే దుష్ట పన్నాగాలు, దుర్మార్గ ప్రయత్నాలు జరుగుతున్నాయో గ్రామాల్లో చర్చ పెట్టాలి. కేసీఆర్ చెప్పే మాటలు ఎంతవరకు నిజం అనే మాటను గమనిస్తే దేశానికే ఎంతో మేలు జరుగుతుంది. దేశం మొత్తం బాగుంటేనే మనం బాగుంటాం. దేశపురోభివృద్ధిలోనే మన పురోభివృద్ధి ఉంటుందని కెసిఆర్ అన్నారు. వాస్తవం చెప్పాలంటే.. ఈ రోజు ప్రపంచంలోనే అత్యధికంగా వ్యవసాయ అనుకూలమైన భూమి కలిగి ఉన్నది ఒకేఒక దేశం భారతదేశం. అమెరికాలో వ్యవసాయ అనుకూల భూమి 29శాతమే. చైనాలో వ్యవసాయ అనుకూల భూమి16శాతమే. భారతదేశ భూభాగాన్ని ఎకరాల్లో కొలిస్తే.. 83కోట్ల ఎకరాలు. ఇందులో సరాసరి 41కోట్ల ఎకరాలు అద్భుతమైన పంట పండే భూములున్నాయి. మూడు రకాల ఆగ్రో వాతావరణ పరిస్థితులు మనకు ఉన్నాయి. సూర్యకాంతి పడే అద్భుతమైన దేశం మనది. దేశంలో 1.40లక్షల టీఎంసీల వర్షం కురుస్తుంది. ఇందులో 70వేల టీఎంసీలు ఆవిరైపోతే.. 70వేల టీఎంసీలు కృష్ణా, గోదావరి, గంగా, నర్మదలా లాంటి నదుల్లో ప్రవహిస్తుంది. ఇందులో దేశం వాడుతున్నది కేవలం 20వేల టీఎంసీలే. మిగిలిన 50వేల టీఎంసీలు సముద్రం పాలవుతున్నయ్. మరెందుకు నీటి యుద్దాలు జరుగుతున్నయ్? దుర్మార్గమైన కేంద్ర కేంద్రం అనుసరిస్తున్న విధానాలపై మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ వాటర్ పాలసీతో రాష్ట్రాలు జట్లు పట్టుకుంటున్నాయని విమర్శించారు. 'చెబితే ప్రపంచముందు సిగ్గుపోతుంది. ౹౹ ÷శిశ రాజధాని ఢిల్లీలో మంచినీళ్లు రావు. కరెంటు రాదు. ఉపన్యాసాలు వింటే టీవీలు బద్దలైతయ్. రైతులు, విద్యార్థులు, యువకులు, విద్యావేత్తలు ఆలోచించాలి. దేశంలో స్థాపిత 4.10లక్షల మెగావాట్ల విద్యుత్ ఉంది. దేశ ఏ ఒక్క రోజు 2.10లక్షల మెగావాట్లకు మించి వాడలేదు. తెలంగాణలో తప్పా భారతదేశంలో ఏయే రాష్ట్రంలో, ప్రధాని సొంత రాష్ట్రం సహా 24 గంటల కరెంటు ఇచ్చే పరిస్థితి లేదు. మంచినీరు ఇవ్వరు.. సాగునీరివ్వరు.. కరెంటు ఇవ్వరు.. ఉద్యోగాలు ఇవ్వరు.. ఉపన్యాసాలు వినాలా? ఎన్ని రోజులు వినాలి?' అని నిలదీశారు. దేశంలో ఆలోచనా సరళి మారాలని సీఎం కేసీఆర్ అన్నారు. 'ఎన్నికల్లో పార్టీలు, నాయకులు గెలుస్తున్నారు. ఎన్నికల్లో ప్రజలు గెలవాలి. ప్రజల అభిప్రాయం గెలవాలి. ఎన్నికల తదనంతరం ప్రజలకు ఇచ్చిన వాగ్దానం తూ.చా.తప్పకుండా నెరవేర్చాలి. లేకపోతే నిలబెట్టి నిలదీసే పరిపూర్ణమైన ప్రజాస్వామ్య పక్రియ రానంత వరకు ఈ దేశంలో ఇవే ఉపన్యాసాలు, సొల్లు పురాణాలు, కాలక్షేపాలు చూస్తాం తప్ప న్యాయం జరుగదు. రాబోయే రోజుల్లో దేశాన్ని రక్షించుకునేందుకు, తెలంగాణ పోరాట పంథా, పౌరుషం ఉన్న గడ్డ కాబట్టి ఇక్కడి నుంచి విజ్ఞాన వీచికలు ప్రసారం కావాలి. అందులో భాగంగానే చాలామంది ముఖ్యమంత్రులు, పెద్దలు ఖమ్మానికి రాబోతున్నరు. ప్రజలంతా వచ్చిన పాల్గొనాలి. దేశాన్ని రక్షించు కునేందుకు అందరూ నడుం కట్టాలి. మేం బాగున్నం కాదా..? పొరుగింటోళ్లు ఏమైతే ఏంటీ అనుకుంటే.. ఒక రోజు మనకు ఇబ్బంది వస్తుంది. మీ అందరి దీవెనతో తెలంగాణలో రాష్ట్రంలో మౌలిక వసతులు, ప్రజా సంక్షేమం కానీ, కులమత, వర్ణవర్గ రహితంగా కడుపులో పెట్టుకొని ముందుకుపోతున్నమో.. అదే పద్ధతిలో ముందుకు పోదాం.. అందరినీ కడుపులో పెట్టుకొని చూసుకుందాం' అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రిపువ్వాడ నాగేశ్వరరావు, మాజీ మంత్రి తుమ్మల తదితరులు పాల్గొన్నారు.

## మానుకోటలో బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

మొదటి పేజీ తరువాయి..

సమీకృత కలెక్టరేట్ భవనాన్ని కెసిఆర్ ప్రారంభించారు. వేద మంత్రోచ్ఛరణాల మధ్య పూజలు చేపట్టారు. పూజల అనంతరం కలెక్టర్ కార్యాలయంలో సీట్లో కలెక్టర్ శశాంక్‌ను కూర్చోబెట్టారు. మహబూబాద్ జిల్లా కేంద్రంలో సమీకృత కలెక్టరేట్ భవనాన్ని కొత్తగా నిర్మించారు. అంతకుముందు కార్యాలయానికి చేరుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత కార్యాలయాన్ని ప్రారంభించి, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం చాంబర్‌లో కలెక్టర్ శశాంకను సీట్‌లో కూర్చుండబెట్టి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు ప్రశాంత్ రెడ్డి, ఎర్రబెల్లి దాయకర్ రావు, సత్యవతి రాథోడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఎంపీ కవిత, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, రాజయ్యతోపాటు పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిథులు, ఇతర నాయకులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవం అనంతరం సర్వమత ప్రార్థనలు జరిగాయి. మరో వైపు సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లాలో ప్రతిపక్ష నేతలను నిన్న రాత్రి నుంచి ముందస్తు అరెస్ట్ చేస్తున్నారు.

## రంగంలోకి ఠాక్రే...

మొదటి పేజీ తరువాయి..

పార్టీ నేలతో ఆయన సమావేశమయ్యారు. పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి సహా పలువురు నేతలు పాల్గొన్నారు. నియోజకవర్గంలో బిజీగా ఉండటం వల్లే ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమావేశానికి రాలేకపోయారని థాక్రే చెప్పారు. కోమటిరెడ్డికి ఎలాంటి అసంతృప్తి లేదని స్పష్టం చేశారు.

గాంధీభవన్‌లో జరిగే తదుపరి సమావేశాలకు ఆయన హాజరవుతారని వెల్లడించారు. ఎవరూ బాధపడాల్సిన అవసరం లేదని.. కాంగ్రెస్ నాయకులంతా కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నారని మానిక్ రావు ఠాక్రే వెల్లడించారు. థాక్రే కాంగ్రెస్‌లో సీనియర్ లీడర్ అని, ఆయనఅనుభవం దృష్ట్యా తెలంగాణలో పార్టీని ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో కాంగ్రెస్ అధిష్టానం ఇక్కడికి పంపిందని రేవంత్ రెడ్డి అన్నారు. అందరితో మాట్లాడారని అన్నారు. అందరూ కలసి ముందుకు సాగుతామని, కెసిఆర్ కుటుంబ పాలనపై పోరాడుతామని అన్నారు.

## సంక్రాంతి కానుకగా వందేభారత్

మొదటి పేజీ తరువాయి..

గంటలకు తొలి వందే భారత్ రైలు కూత పెట్టనుంది. షెడ్యూల్ ప్రకారం ఈనెల 19వ తేదీన కార్యక్రమం జరగాల్సి ఉన్నప్పటికీ పండగ సమయంలో తెలుగు ప్రజలకు కానుకను ఇచ్చేందుకు నాలుగురోజులు ముందే ఈ రైలు ప్రారంభించనున్నారు. దేశంలోని 8వ వందే భారత్ రైలు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి వరంగల్, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి మీదుగా దాదాపు 8 గంటల్లో విశాఖపట్టణం చేరు కోనుంది.

# స్వామి వివేకానంద జయంతి

## పూలమాల వేసి నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్పర్సన్

**జగిత్యాల జనవరి 12 (ప్రజామంటలు):** స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా జగిత్యాల పట్టణ 45 వ వార్డులో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన



మున్సిపల్ చైర్పర్సన్ డా. బోగ శ్రావణి ప్రవీణ్. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ స్వామీ వివేకానంద రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. వేదాంత, యోగ తత్త్వ శాస్త్రములలో సమాజముపై అత్యంత ప్రభావము కలిగించిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడని, హిందూ తత్వ చరిత్ర, భారతదేశ చరిత్రలలోనే ఒక ప్రముఖ వ్యక్తి.రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడు. భారతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండులలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయము చేసిన ఖ్యాతి అతనికి ఉంది. దేశానికి యువతే పట్టుకొమ్మలని, వారు సంకల్ప బలంతో ఏదైనా సాధించగలరని స్వామి వివేకానంద ఎన్నో ప్రసంగాలు చేశారాని వారి గుర్తుగా నేడు జాతీయ యువజన దినోత్సవం జరుపుకుంటున్నామని, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ డా. నరేష్, కౌన్సిలర్ బోడ్ల జగదీష్, యూత్ అధ్యక్షుడు గిరి, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, రాజ గోపాల చారి, కౌన్సిలర్ లు, నాయకులు పాల్గొన్నారు.

## రాయికల్‌లో వివేకానంద జయంతి ఉత్సవాలు

**రాయికల్ జనవరి 12 (ప్రజామంటలు):** రాయికల్ పట్టణంలో నాలుగో వార్డ్ లో స్వామి వివేకానంద 160 జయంతి కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో



ఘనంగా నిర్వహించారు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతు స్వామి వివేకానంద భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ ఆధ్యాత్మిక నాయకులలో ఒకరు. అతను కేవలం ఆధ్యాత్మిక మనస్సు కంటే ఎక్కువఅతను ఫలవంతమైన ఆలోచనాపరుడని గొప్ప వక్త మరియు ఉద్వేగభరితమైన దేశభక్తుడు. అతను తన గురువైన రామకృష్ణ పరమహంస యొక్క స్వేచ్ఛా-ఆలోచనా తత్వాన్ని కొత్త ఉదాహరణగా ముందుకు తీసుకెళ్లాడని తెలిపారు . పేద మరియు పేదల సేవలో, తన సర్వస్వాన్ని తన దేశం కోసం అంకితం చేస్తూ, సమాజ అభివృద్ధికి అవిశ్రాంతంగా పనిచేశాడని. అతను హిందూ ఆధ్యాత్మికత పునరుజ్జీవనానికి బాధ్యత వహించాడని, ప్రపంచ వేదికపై హిందూ మతాన్ని గౌరవనీయమైన మతంగా స్థాపించాడు. ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా వివేకానంద మాటలు ముఖ్యంగా దేశంలోని యువతకు స్వీయ-అభివృద్ధి లక్ష్యాలుగా మారాయి. అందుకే ఆయన జన్మదినమైన జనవరి 12 ని భారతదేశంలో జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మహేష్ నాయకులు రావిన్, మహేష్, సంజీవ్, మధు ఇతరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా నీరెటి శ్రీనివాస్



**రాయికల్ జనవరి 12( ప్రజామంటలు):** మండలం లోని ఇటిక్యాల గ్రామ అంబేద్కర్ యువజన సంఘం( మాల) అధ్యక్షులుగా నిరేటి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా గుండ భూమేష్, కంటే విష్ణు, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల లక్ష్మణ్, సంయుక్త కార్యదర్శిగా గుండ ఆనంద్, గుండ చంద్రమోహన్, కోశాధికారి బిట్ల గంగారం ఎన్నికయ్యారు. నూతన ఎన్నికైన కార్యవర్గ సభ్యులను గ్రామ ప్రజలు యువజన సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## రజక సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల జనవరి 12 (ప్రజామంటలు):** తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫైళ్ల ఆశయ్య ఆధ్వర్యంలో ప్రచురించిన కాలమానిని జగిత్యాల డా:యం.సంజయ్ కుమార్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఆవిష్కరించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ.... రజకుల కోసం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్



రావు రజకులకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందించారని, వీరనారి ఐలమ్మ జయంతి ఉత్సవాలు ప్రభుత్వ అధికారికంగా నిర్వహించిందని, మోడ్రన్ దొబిగాట్లు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్మిస్తుందని, తెలిపారు. రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ.... రజక వృత్తిదారులకు మౌలిక సౌకర్యాలు, సంక్షేమ పథకాలు అందించే దిశలో ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో రజకులంత ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రజకసంఘం అధ్యక్షులు పెద్దింటి రాజు, ఉపాధ్యక్షులు మద్రి పెల్లి లక్ష్మినారాయణ,మద్రిపల్లి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి, గోల్లపెల్లి నాగరాజు కోశాధికారి, బోరగల్ల రాజేశ్వర్, మద్రిపల్లి రాజగంగారాం, జంబుక తిరుపతి, మతులాపురం హన్మంతు, గొల్లపల్లి రాజయ్య, మద్రి పెల్లి గంగాధర్, బోరగల్ల రాజేశం, సట్ట రవి, బండపెల్లి శ్రీనివాస్, జగిత్యాల రజకసంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా కేంద్రంలోని కిడ్జ్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. ఈ పండగ ప్రకృతి పండగ అని, సాంస్కృతిక అంశాలు మానసిక వికాసానికి శారీరక ఆరోగ్యానికి, ఏకాగ్రతకీ ఎంతగానో దోహదపడుతాయన్నారు. పాల్గొన్న పాఠశాల డైరెక్టర్ ఉమకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు

# మాస్టర్ ప్లాన్‌ను మున్సిపాలిటీకే పరిమితం చేయాలి

## ప్రత్యామ్నాయం పై దృష్టి సారించాలి

### ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల జనవరి 12 (ప్రజామంటలు):** రిక్రియేషన్, ఇండస్ట్రియల్ జోన్ల నుండి రైతుల భూములను ఉపసంహరించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ.... రైతుల పట్టా భూములు తీసుకోవద్దనీ అన్నారు. ఎమ్మెల్యే బాధ్యత తీసుకొని ప్రభుత్వానికి నివేదించి, మాస్టర్ ప్లాన్ ఉపసంహరింప చేయాలన్నారు. ప్రభుత్వ భూములు ఉండగా పట్టా భూముల్లో జోన్లు ఏర్పాటు చేయడంలో ఆంతర్యం ఏమిటనీ ప్రశ్నించారు. పార్కుకు, ఆటస్థలాలు, పరిశ్రమల కోసం ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూములను పరిశీలించాలని హితవు పలికారు. రైతులు తమ హక్కులు కాపాడుకోవడం కోసం కాంగ్రెస్ మద్దతు ఉంటుందన్నారు. జగిత్యాల మున్సిపాలిటీ ప్రతిపాదిత మాస్టర్ ప్లాన్ లో మున్సిపాలిటీ పరిధిని మించి పరిసర గ్రామాలు నర్సింగాపూర్, తిమ్మాపూర్, తిప్పన్నపేట, హస్నాబాద్, లింగంపేటను చేర్చడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షలాది రూపాయల విలువైన భూములను రిక్రియేషన్, ఇండస్ట్రియల్ జోన్ లో చేర్చడం తో రైతులు తమ భూముల పై హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ భూములపై ఎందుకు దృష్టి సారించడం లేదన్నారు. ప్రభుత్వ భూములు ఉండగా రైతుల పట్టా భూములను జోన్ లలో ఎందుకు చేర్చారు అని ప్రశ్నించారు. నర్సింగాపూర్ గ్రామంలో 437/112/2 లో సుమారు 220.4 ఎకరాల భూమిలో రిక్రియేషన్ ఏర్పాటు చేసే అవకాశం ఉందని తెలిపారు. తిమ్మాపూర్ లో 363 సర్వే నంబర్ లో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉంది. రైతులను చైతన్య పర్చడం మా బాధ్యత అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. గృహ నివాసాలకు దూరంగా ఉండాల్సిన ఇండస్ట్రియల్ జోన్ ను ఇళ్లకు సమీపంలో ప్రతిపాదించడంతో కాలుష్యం తో పెనుప్రమాదం పొంచి ఉందన్నారు. 1989 లో జగిత్యాల మాస్టర్ ప్లాన్ కేవలం మున్సిపాలిటీ కే పరిమితం అయింది అని గుర్తు చేశారు. గతంలో జరిగిన పొరపాట్లు జరుగకుండా మెరుగైన చర్యలతో మాస్టర్ ప్లాన్ ఉండాలన్నారు. మాస్టర్ ప్లాన్ నెపంతో పరిసర గ్రామాలను చేర్చుతారని ఎవరు ఊహించ లేదని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. యావ ర్ రోడ్డు విస్తరణకు 2017 జూన్ 30 నాటికే జీవో జారీ చేసినా, కాంగ్రెస్ పాలనలో చేపట్టకుండ అడ్డుకున్నారని అన్నారు. ప్రభుత్వానికి పరిశ్రమలు ఏర్పాటు చేయాలనే సంకల్పం ఉంటే మూసివేసిన చక్కర ఫ్యాక్టరీ ని పునః ప్రారంభించాలన్నారు. ప్రతిపక్షాల పై ఆరోపణలు నెట్టి పబ్బం గడుపుకోవద్దు అని హితవు పలికారు. యావర్ రోడ్డు 40 ఫీట్ల నుండి 60 ఫీట్లకు విస్తరించాం. కాంతి భవన్ నుండి సర్దార్ సత్రం వరకు, పాత బస్ స్టాండ్ నుండి గంజ్ రోడ్డు వరకు, బాలాజీ థియేటర్, తహసిల్ చౌరస్తా విస్తరించామని గుర్తు చేశారు. కాంగ్రెస్



పాలనలోనే బైపాస్ రోడ్డు వేశామని గుర్తు చేశారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, తాము అభివృద్ధిని ఆహ్వానిస్తామని అన్నారు. ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ఎమ్మెల్యే బాధ్యత తీసుకోవాలి. ప్రభుత్వ దృష్టి కి తీసుకెళ్ళి, మాస్టర్ ప్లాన్ లో సూచించిన జోన్ల పరిధిలోని గ్రామాలను ఉపసంహరించుకున్నట్లు ప్రకటింపజేయాలి. మాస్టర్ ప్లాన్ మున్సిపల్ కే పరిమితం చేయాలని ఎమ్మెల్సీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, పిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి బండ శంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లేపల్లి దుర్గయ్య, లైశెట్టి విజయ్ భారతపు గంగన్న ఏనుగుల రమేష్, బండారి చంద్రయ్య, కందుల గంగారాం, లైశెట్టి రాజన్న, మ్యాడ రెడ్డి, మైదాం ధర్మయ్య, ప్రశాంత్, తిప్పన్నపేట గ్రామ రైతులు యువకులు, కాంగ్రెస్ నాయకులు.... మొజొయిద్దిన్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, రమేష్ రావు, జున్ను రాజేందర్, మన్సూర్, పుప్పాల అశోక్, గుండా మధు, విజయ్, లక్ష్మణ్, గంగాధర్, నేహాల్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# నర్మెటలో స్వామి వివేకానంద జయంతి

## స్వామి వివేకానంద అడుగుజాడల్లో యువత నడవాలి

### బిజెపి జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్ రెడ్డి

**నర్మెట్ట/ తరిగొప్పుల జనవరి 12 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ నర్మెట్ట మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో నర్మెట మండల కేంద్రంలో స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం వెల్దండ గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకా నంద జయంతి నిర్వహించడం జరిగింది. తరిగొప్పుల మండల కేంద్రము లో ఆవుల శ్రీనివాసు అధ్వంర్యలొ స్వామి వివేకానంద జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశామంత రెడ్డి మరియు జనగాం నియోజకవర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ హాజరై ఆ మహనీయుడి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.... యువత స్ఫూర్తి దాత, మార్గదర్శి, మరియు భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అని అన్నారు ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర తుల్యమైన హృదయం కలిగినటువంటి యువత దేశానికి కావాలని యువత అనుకుంటే సాధ్యం కానిది ఏది లేదని అన్నారు. స్వామి వివేకానంద ని ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడలో యువత నడవాలని అన్నారు. యువతను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ నవీన్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు శాతెల్లి రాజు, బిజెపి మండల ఉపాధ్యక్షులు హనుమారెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పిన్నిటి శ్రీనివాస్ రెడ్డి, మండల కార్యదర్శి వెంకటేష్,బీజేవైఎం జనగామ పట్టణ అధ్యక్షులు క్రాంతి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి వెంకటేష్, మండల అధికార ప్రతినిధి మంద వాసుదేవ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు పోలురాజు, దళిత మోర్చా మండల అధ్యక్షులు గూటం విష్ణు, సోషల్



మీడియా మండల కన్వీనర్ మోహన్ భాష, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు అవినాష్, శ్రీనివాస్, సీనియర్ నాయకులు హరేందర్ రెడ్డి, భూత్ అధ్యక్షులు కిరణ్, రాజు, నాయకులు సిద్ధులు, రాజు, శ్రీకాంత్, చిరంజీవి, ఉప్పలయ్య తరిగొప్పుల మండలంలోని జంగా వీరకుమార్, రాంబ్రహ్మాచారి, వేంకటేష్, అంజిరెడ్డి, కొన్నే రాజు తదితరులు పాల్గొన్నారు.

# రామాలయ, శివాలయ ప్రతిష్ఠాపన ఆహ్వాన కరపత్రిక ఆవిష్కరణ

**జనగామ జనవరి 12 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని శ్రీరామ్ నగర్ కాలనీ, మూలబావిలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ హనుమత్ లక్ష్మణ సమేత సీతారామచంద్రస్వామి, శ్రీరామనాథస్వామి (శివాలయం), గణపతి, సుబ్రహ్మణ్యం, ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన మహోత్సవాలను ఈనెల 30, 31, ఫిబ్రవరి 01వ మూడు రోజుల పాటు అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ సభ్యులు గజ్జెల నర్సిరెడ్డి తెలిపారు. దేవాలయ ప్రధాన అర్చకులు డాక్టర్ మోహనకృష్ణ భార్గవ, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు.. ఈ ప్రతిష్ఠాపన మహోత్సవ మూడు రోజుల్లో చండీ, రుద్ర, సుదర్శన యజ్ఞాలను 21 మంది ఋత్విక్కులు, వేద పండితులతో అంగరంగ వైభవముగా నిర్వహించడానికి సన్నద్ధమవుతున్నట్లు కమిటీ సభ్యులు కందాడి మల్లారెడ్డి తెలిపారు. ఈ యాజ్ఞిక క్రతువులు, ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాలు పురోహిత సార్వభౌమ డాక్టర్ మోహనకృష్ణ భార్గవ, యాజ్ఞిక రత్నాకర, చతుర్వేద ఘనాపాఠి డాక్టర్ తిప్పవజ్జుల శాయికృష్ణ శర్మ, శ్రీరామోపాసాక దురందరులు రాంభట్ల ఆదిత్యశర్మ, శ్రీ విద్యోపాసకులు చల్లా విశ్వతేజ భార్గవ, పాంచరాత్ర, వైఖానస పండితులు గోపు రాఘవేంద్ర భార్గవ, మోహనకృష్ణ శిష్యబృందం పాల్గొంటారని



కమిటీ సభ్యులు యెలసాని కృష్ణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమాలకు పలువురు ప్రముఖులు అతిథులుగా ఆహ్వానిస్తున్నామని కమిటీ సభ్యులు జక్కా నర్సిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్కా ఉపేందర్ రెడ్డి, యెలసాని రాంబాబు, పాశం శ్రీశైలం, కుర్రెముల రాంప్రసాద్, సత్యనారాయణ, కందాడి యాదగిరి, తూముకుంట్ల హనుమారెడ్డి, కళ్లెం నాగరాజు రెడ్డి, పక్కీరు దామోదర్ రెడ్డి, మైలారం చంద్రమౌళి పాల్గొన్నారు.

# జాతీయ యువజన దినోత్సవం - స్వామి వివేకానంద జయంతి

**ఇబ్రహీంపట్నం జనవరి 12 (ప్రజామంటలు):** ఇబ్రహింపట్నం మండలములోని వర్షకొండ గ్రామములో జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని హిందుసేన ఆధ్వర్యములో వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. బలమే జీవనం బలహీనతే మరణం మన లక్ష్య సాధనలో మంచి ఉంటే ఎంతటి కష్టాన్నైనా ఎదుర్కోవచ్చు. యువతే మాత్రమే నా భారత దేశం యొక్క బలం అని ఇలా ఎన్నో యువతకు స్ఫూర్తినిచ్చేవ్యాఖ్యలు అందించిన స్వామీజీ వివేకానందను ఆయన జయంతి సందర్భంగా మనము స్మరించుకుంటు ఆ మహానుభావుడు యొక్క లక్ష్యం యువత మేలుకోవడం గ్రామ దేశ అభివృద్ధి లో భాగస్వామ్యం కావడం ఈ దేశ అభివృద్ధికి, ధర్మ రక్షణకు యువత ముందుండాలని, బలమైన సంకల్పం కలిగిఉండాలని, కానీ అలాంటి యువత ఈ రోజు చేడు వ్యసనాలకు బానిసై కొన్ని రకాల మత్తు పదార్థాలకు బానిసై తమ స్వీయ ఉనికిని మరిచిపోయి తమ శక్తి సామర్థ్యాలను కోల్పోతున్నారు. ఇలా ఉండడం వల్ల ఊరి అభివృద్ధి లో తద్వారా దేశ అభివృద్ధి లో యువత వెనకంజలో ఉందని కార్యక్రములో పాల్గొన్న హిందుసేన యువకులు తెలిపారు.ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ దొంతుల శ్యామల తుకారాం, ఎంపీటీసీ పోనుకంటి చిన్న



వెంకట్, ఉప సర్పంచ్ మంగిలిపెల్లి లక్ష్మణ్, వి డి సి అధ్యక్షులు దోమకొండ రాజన్న, మామిడి సురేష్ రెడ్డి, భా.జ.పా. నాయకులు దగ్గుల అశోక్, పెసరి లక్ష్మన్, చిలివేరి శ్రీధర్, వేముల శ్రీహరి, విశ్వహిందూ పరిషత్ పూదరి కార్తికేయ , శ్రీధర్ రెడ్డి రణధీర్, ఏబీవీపీ కార్యకర్తలు, సల్కం నర్సయ్య, ప్రవాసి మిత్ర గల్ఫ్ నాయకులు కంటం రాజు కుమార్ మరియు హిందుసేన సభ్యులు పాల్గొన్నారు.

## గౌతమ ఆశ్రమ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**జగిత్యాల జనవరి 12 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని గౌతమ ఆశ్రమ పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు




ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అన్నపూర్ణ కైలాసం ఉపాధ్యాయ బృందంతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మృత్తిక పాత్రలు పాలు పొంగించి అగ్ని దేవునికి నివేదించారు. సంక్రాంతి సంబరాల పాటలతో పాఠశాల వాతావరణమంతా పండుగ వాతావరణం తలపించింది. విద్యార్థినిలు సాంప్రదాయ దుస్తులతో సంక్రాంతి పాటలకు అనుగుణంగా నృత్యాలు చేశారు. హరిదాసుల కీర్తనలు, సంక్రాంతి పాటలతో హోరెత్తించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## ముందస్తు సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఫ్యాషన్ నమః కార్యక్రమం

### బుగ్గారం కళ్యాణి టెక్నో పాఠశాలలో ముందస్తు సంక్రాంతి

**బుగ్గారం జనవరి 12 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని కళ్యాణి టెక్నో పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఫ్యాషన్ నమహా అనే నూతన కార్యక్రమాన్ని



నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాలల్లోని పిల్లలు భారతదేశంలోని అన్ని ప్రాంతాలలోని ప్రజల ఆచార వ్యవహారాలను సాంప్రదాయాలను వారు ధరించే దుస్తులను కళ్ల కట్టినట్టుగా చూపారు. అనంతరం సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను తెలిపారు ఈ కార్యక్రమంలో పిల్లలు ముగ్గులు వేసి వాటిలో గొబ్బమ్మలను నిలిపి రకరకాల ధాన్యపు గింజలను వేశారు. పలువురు విద్యార్థులు హరిదాసుల వేషాలతో అలరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అబ్దుల్ రెహమాన్ ప్రిన్సిపాల్ జీవన్, వైస్ ప్రిన్సిపల్ శృతి, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రేపటి భావితరంనకు వారధులు యువతే

### జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

**జగిత్యాల జనవరి 12 (ప్రజామంటలు):** యువత దేశానికే వెన్నెముక అంటూ జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. యువత అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని అన్నారు. రేపటి బావితరంనకు వారదులు యువతే అని స్వామి వివేకానంద జీవితాన్ని, మాటలను యువత స్ఫూర్తిగా తీసుకోని జీవితంలో వారి కంటూ ఒక విలువైన స్థానాన్ని ఏర్పరచుకోవడానికి అందివచ్చే అవకాశాలను తప్పక పొందుకుంటూ రేపటి జాతి నిర్మాణంలో ముందుండి సాగాలని సూచించారు.



## పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి, జెడ్పీ చైర్ పర్సన్, ఏం.పి.

**జగిత్యాల జనవరి 12 (ప్రజామంటలు):** ధర్మపురి పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల



ఈశ్వర్, పెద్దపెల్లి పార్లమెంట్ సభ్యులు వెంకటేష్ నేత, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. కార్యక్రమంలో భాగంగా పుట్టబంగారం స్థలంలో ఆర్చ్, సాలహారం, కాంపౌండ్ వాల్ మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి,జాతిపిత మహాత్మాగాంధీ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎమ్మెల్యే రోలింగ్ క్రికెట్ కప్ పోటీలను కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ ఛైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి, జెడ్పీటీసీలు అరుణ,బాధినేని రాజేందర్, ఎంపీపీ చిట్టి బాబు, మున్సిపల్ ఛైర్మన్ సంగి సత్తమ్మ, టెంపుల్ రెనవేషన్ కమిటీ ఛైర్మెన్ ఇందారపు రామయ్య, మాజీ రైతు బంధు మండల కన్వీనర్ భీమయ్య మరియు ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# గవర్నర్ల తీరుతో తలవంపులు!

తమిళనాడు గవర్నర్ రవి వ్యవహారంతో ఇప్పుడు మరోమారు గవర్నర్ వ్యవస్థపై దుమారం చెలరేగుతోంది. గవర్నర్ వ్యవస్థ కేంద్రంలో అధికారంలో ఉన్న వారికి జేబుసంస్థగా మారింది. ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేని ఈ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా దేశ ఖజనాపై భారాన్ని తగ్గించుకోవచ్చు.ప్రధాని మోడీ రాజకీయ అవసరాల కోసం గవర్నర్లను ఉపయోగించుకుంటున్న తీరు వివాదాస్పదంగా మారింది. ఇప్పుడు పాలకులు ఎవరన్నది ముఖ్యం కాదు. ప్రధానంగా గవర్నర్ వ్యవస్థ రద్దుపై దృష్టి సారించాలి. ఎందుకంటే ఇది దేశానికి ఆర్థికంగా భారంగా మారింది. ప్రజల సొమ్ముతో ఈ వ్యవస్థ వల్ల ఏటా కోట్లాది రూపాయలు వృధా అవుతున్నాయి. దీనికితోడు రాజకీయాలకు రాజ్‌భవన్‌లు వేదికగా మారుతున్నాయి. అలాగే రాజకీయ పునరావాసంగా గవర్నర్లను నియమిస్తున్నారు. తాబేదార్లను నియమించే ఈ వ్యవస్థతో ఉపయోగం లేకపోగా ఆర్థికంగా భారం పడుతోంది. అందువల్ల తక్షణం గవర్రనర్ వ్యవస్థను రద్దు చేస్తే దేశానికి, ఆర్థికరంగానికి మేలు చేసిన వారు అవుతారు. గతంలో అనేక అనుభవాలు చూశాం. ఏ విధంగా గవర్నర్ వ్యస్థను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిర పరిచారో? గవర్నర్ల వ్యవస్థ అనవసరమని అనుకుంటున్న తరుణంలో వారంతా రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. తాజాగా తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి చర్యలు ముమ్మాటికి సమాఖ్య స్ఫూర్తిపై దాడి అన్నవిమర్శలు వస్తున్నాయి. అలాగే తెలంగాణలో తమిళసై కూడా రాజకీయాల్లో వేలు పెడుతున్నారని బిఆర్ఎస్ ప్రభుత్వ ఆరోపిస్తోంది. ఒకటి కాదు..రెండు కాదు.. అనేక రాష్ట్రాల్లో ఇప్పుడు గవర్నర్ల తీరు చర్చగా మారింది. తమిళనాడు గవర్నర్‌గా రిటైర్డ్ ఐపిఎస అధికారి రవి నియమితులైనప్పటి నుండి ఆయన వివాదాస్పదంగానే వ్యవహరిస్తున్నారు. ఆయన తీరుపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ ఎప్పటి కప్పుడు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో పాటు,కేంద్ర ప్రభుత్వానికి లేఖలు కూడా రాశారు. తాజాగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు డిఎంకె ఫిర్యాదు చేసింది. ప్రభుత్వం రూపొందించిన ప్రసంగ పాఠానికి తన ఇష్టం వచ్చినట్లు మార్పులు చేర్పులు చేసి రాష్ట్ర శాసనసభలో చదవడం దీనికి పరాకాష్ట. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు చెలరేగుతుండగానే సివిల్ సర్వీసు అభ్యర్థులతో బుధవారం జరిపిన ముఖాముఖిలో కేంద్రం చెప్పినట్లు మాత్రమే నడుచుకోవాలని చెప్పడాన్ని బరితెగింపుగానే అర్థం చేసుకోవాలి. మాజీ ఐపిఎస్ అధికారి అయిన రవికి రాజ్యాంగం, దాని నిర్దేశాలు, ప్రజాస్వామ్య సాంప్రదాయాల గురించి తెలియవని అనుకోలేం. ఇదంతా ఉద్దేశ్యపూర్వకంగానే ఏస్తున్నారని అనుకోవాలి. తమిళగం పేరును రాష్ట్రానికి పెట్టాలని గవర్నర్ ప్రవచిస్తున్న తీరు సరికాదు. ఇది ఆయన పరిధిలో లేనిదనే చెప్పాలి. శాసనసభలో చదవడానికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రసంగపాఠంలోనూ తమిళనాడుకు బదులుగా తమిళగంను ఆయన చేర్చి చదవడం అన్నది తన పరిధిని దాటి చేసిన చర్యగా చూడాలి. అందుకే గవర్నర్ ప్రసంగానికి బదులుగా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన ప్రసంగపాఠాన్నే శాసనసభ రికార్డుల్లో చేర్చాలని ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రతిపాదించాల్సి వచ్చింది. దానిని సభ ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. శాసనసభలో చదవాల్సిన ప్రసంగపాఠాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే గవర్నర్‌కు పంపుతుంది. దానిని పరిశీలించి, ఆమోదించిన తరువాతే తుది పాఠాన్ని ఖరారు చేస్తారు. ఒక వేళ అభ్యంతరాలుంటే, తెలియచేస్తే ప్రభుత్వం సవరించే అవకాశం ఉంటుంది. ఒకవేళ సవరించకుండా అదే ప్రసంగాన్ని మళ్ళీ పంపితే గవర్నర్ దానిని ఆమోదించాల్సిందే. అలా ఆమోదించిన ప్రసంగాన్నే సభలో చదవాలి. ఇది రాజ్యాంగ సంప్రదాయం!



అత్యున్నత న్యాయస్థానం కూడా అనేక సందర్భాల్లో దీనినే ధృవీకరించింది. రాష్ట్రపతి, గవర్నర్లకు విధి నిర్వహణలో సొంత అభిప్రాయాలకు తావు లేదంటూ రాజ్యాంగ నిర్దేశిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రసంగ పాఠాన్ని ఆమోదించి, చదవాల్సిన సమయంలో దానిని పక్కన పెట్టి సొంత అభిప్రాయాలనో, తనను నడిపించే వారి అభిప్రాయాలనో ఏకరువు పెట్టడం ద్వారా రాజ్యాంగ విలువలను గవర్నర్ రవి తుంగలో తొక్కారు. గవర్నర్‌ను కేంద్ర ప్రభుత్వమే నియమిస్తుంది. కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా కూడా ఆయన భావించవచ్చు. సమాఖ్య వ్యవస్థ బలపడాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంధానకర్తలుగా గవర్నర్లు వ్యవహరించాలి. సమన్వ యానికి చొరవ చూపాలి. కానీ అలా జరగడం లేదు. దేశంలో గవర్నర్ల తీరు తరచూ వివాదాస్పదం అవుతోంది. నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలతో గవర్నర్ల ఘర్షణ ధోరణి పెరిగింది. కేరళ, పశ్చిమ బెంగాల్, తెలంగాణ,తమిళనాడు ఇలా చెప్పుకుంటూ పోతే జాబితా చాలా ఉంది. ఇది యాదృచ్ఛికంగా జరుగుతున్నది కాదు. రాష్ట్రాను బలహీన పరిచి, బలమైన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్న బిజెపి సిద్దాంతంలో భాగంగానే ఈ దాడులు జరుగుతున్నాయి. వీటిని ప్రతిఘటించి, సమాఖ్య వ్యవస్థను, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత భారత ప్రజలందరిది. గవర్నర్ల వ్యవస్థను ఎత్తేయాల్సిన అవసరం ఇటీవలి వరుస ఘటనలు రుజువు చేస్తున్నాయి. ఇన్నాళ్లూ కాంగ్రెస్ పార్టీ గవర్నర్ల వ్యవస్థను అపహాస్యం చేసింది. ఇష్టారాజ్యంగా వాడుకుంది. రాజ్‌భవన్లను ఆయా రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయాలుగా వాడుకుంది. అలాంటి కాంగ్రెస్ పార్టీని మించి బిజెపి కూడా అదేతోవలో నడవడం వాంఛనీయం కాదు. వ్యవస్థలను నిర్వీర్యం చేసి, రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన పార్టీగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోయింది. మోడీ నేతృత్వంలోని బిజెపి కూడా కాంగ్రెస్ బాటలోనే నడవడం మంచి పరిణామం కాదు. కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య సంధానకర్తలుగా నిలిచి సమాఖ్య వ్యవస్థ బలపడేలా చూడాల్సిన గవర్నర్ల వ్యవస్థను స్వార్థ ప్రయోజనాల కోసం పాలక పార్టీలు బలి చేసిన తీరును దేశ ప్రజానీకం గతంలో అనేకం చూసింది. కేరళలో నంబూద్రిపాద్ మొదలు అనేక రాష్ట్రాల్లో గవర్నర్ల వ్యవస్థను కాంగ్రెస్ భ్రష్టుపట్టించింది. యూపిలో గతంలో జగదాంబికాపాల్‌ను సీట్లో కూర్చుండబెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే. ఉమ్మడి ఎపిలో ఎన్టీఆర్‌ను దించి నాదెండ్ల భాస్కర్ రావును గద్దెపై కూర్చో బెట్టారు. నిజానికి ఇదంతా వ్యవస్థీకృతంగా ఉన్న లోపం. దీనిపై చర్చించాలి. ఇలాంటి తప్పిదాలు లేకుండా రాజ్యాంగంలో మార్పులు చేసుకోవాలి. మొత్తంగా ఆరోవేలులాగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ఒక్కటే పరిష్కారం కాగలదు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## పశ్చాత్తాపం

"ఏంటిరా! మల్లేశం! హోం వర్క్ చేయలేదు! ఎందుకని అడిగితే నోరెత్తవేరా!" కోపంగా బెత్తం లేపింది సుజల టీచర్.

"వాడంతే టీచర్! ఎవ్వరి హోం వర్క్ చేయడు. బడి వదలంగనే గాలి గాలిగా తిరుగుతడు!"

సందు దొరికింది కదా అని ఒక్కొక్కరు శికాయతుల చిట్టా విప్పారు.

అన్ని వింటూ ...



"నిన్ను కొట్టినా ఆ బండరాయిని కొట్టినా ఒకటేరా! ఎంత మంచి మాటలు చెప్పినా చెవి కెక్కించుకోవు'.

చిరాగ్గా కర్ర అక్కడ పడేసి పాఠం చెప్పటం మొదలుపెట్టింది కానీ మనసు మనసులో లేదు సుజలకు.

***

మిగిలిన టీచర్స్‌తో వాడి విషయం చర్చించింది...

'వాడంతే టీచర్! వాడి గురించి ఇంతగా ఆలోచించాల్సిన అవసరమే లేదు" తేలికగా తీసేశారు.

కానీ సుజల మనసు మల్లేశం గురించి ఆలోచించడం మానలేదు.

పోయిన సంవత్సరం ఆరవ తరగతిలోకి కొత్తగా వచ్చారు. వాళ్ళను బాల్యపు చేష్టల నుండి గాడిలోకి తీసుకుని రావడానికే ఏడాదంతా సరిపోయింది.

మరీ ఈ సంవత్సరం కొరగాని కొయ్యలా మారిన వాడిని చూస్తుంటే చాలా అసహనంగా ఉంది సుజలకు.

ఇంటర్ వెల్ అయింది. అదే ఆలోచిస్తూ, ఆ తరగతి గదిలో అలాగే కూర్చుండి పోయింది. పిల్లలంతా ఉత్సాహంగా ఉన్నారు. ఆ పావుగంట సమయంలోనే లోకం మరచి ఆడుతున్నారు. వాళ్ళలో మల్లేశం కనబడలేదు. వాళ్ళ తరగతి సుజాతను పిలిచి అడిగింది.

"వాడు వాడు నీళ్ళు నమలసాగింది. చెప్పు అమ్మడూ! నేనేం అనునులే! అనగానే

"వాళ్ళ ఇంటి దగ్గర ఓ మేక పిల్ల ఉంది మేడం! దానికి ఆకులు తెంపుకుని రావడానికి అగ్గో! ఆ చెట్టెక్కిండు. అవి కోసుకుని పోయి ఇంట్లో వేసొస్తడు . రోజూ అంతే టీచర్! "అంది.

ఇంతలో బెల్ మోగింది. ఎప్పుడు వెళ్ళి వచ్చాడో వాడు... తూనీగలా పరుగెత్తుకుంటూ రావడం చూసింది.

"అసలు వీడికి చదువు అనవసరం. బైటి పనుల మీద ఉన్న శ్రద్ధ చదువుమీద లేదు. ఇక వీడిని మార్చలేం" అనుకుంది.

వారం రోజుల పాటు వాడి రాయడం గురించి కానీ ,చదవడం గురించి కానీ పట్టించుకోవడమే మానేసింది.

వాడు ఏదైనా ప్రశ్నకు జవాబు చెప్పబోయినా "వద్దు! నువ్వేం చెప్పక్కర్లేదు.నెక్స్ట్, తర్వాత" అని వేరే పిల్లలను అడుగుతూ, వాడి ఫీలింగ్స్ గమనించడం మొదలు పెట్టింది.

మొదట్లో సంతోషంగా ఉన్నా, రాన్రాను అవమానంగా భావించి తలంచుకోవడం చూసింది. ఈ మార్పు కోసమే తాను కూడా ఎదురు చూస్తోంది.

ఓరోజు ఇంటర్వెల్‌లో పిల్లలను చూస్తూ కూర్చున్న సుజల దగ్గరకు నెమ్మదిగా వచ్చి చేరాడు మల్లేశం. ఆశ్చర్యంగా అనిపించింది. " ఈ సమయంలో ఏదో ఒక చెట్టు మీద కదా దర్శనం ఇచ్చే వాడు. అలాంటిది ఇలా వచ్చాడేమిటి" అనుకుంటూకళ్ళతోనే "ఏమిటి ?అన్నట్టు ప్రశ్నించింది.

ఆ చూపు కోసమే ఇంతకాలం ఎదురు చూస్తున్నట్టుగా.. "

"టీచర్! నన్ను కొట్టండి టీచర్! మీకు నా మీద చాలా కోపమొచ్చింది కదా!అదంతా పోయేలా కొట్టండి. కర్ర చేతికిచ్చి భోరుమని ఏడవడం మొదలుపెట్టాడు.

సుజల కళ్ళు, సజల నయనాలైనవి. వాడిలో మార్పు చూసి.

"నిన్ను కొట్టేందుకు నేనెవర్ని రా! నీ చదువు! నీ ఇష్టం! మంచి మాటలు చెబుతాం. వినకపోతే మేం మాత్రం ఏం చేయగలం.?" అంటుంటే...

"టీచర్! టీచర్! ఇంట్లో అన్ని పనులు నేనే చేసి రావాలి టీచర్! అమ్మా నాన్నా ఇల్లు గడవక పట్నం వలస పోయింద్రు. ఇక్కడ తాత నేను నాయినమ్మ ఉంటం. వాళ్ళు పెద్దోళ్ళుగా అన్ని పనులు శాతగావు టీచర్. అన్నీ నేనే చెయ్యాలి.పొద్దుగాల మొదలుకొని పొద్దుగూకిన దాకా. ఇంట్లోకి ఎల్లడానికి వాళ్ళకీ ,వీళ్ళకీ పనుల్లో సాయం చేస్తా టీచర్! కూరగాయలు,ఆకుూరలు అవో ఇవో ఇస్తరు.

అంటున్న వాడిని చూస్తుంటే సుజల మనసులో పశ్చాత్తాపం.

ఎంతో ఎత్తుకు ఎదిగిన గొప్ప వ్యక్తి ఇలా పిల్లవాడి రూపంలో ముందు నిలుచున్నట్లు అనిపించింది .కళ్ళు చెమ్మగిల్లాయి.ఇంతకాలం మల్లేశం ఇంటి పరిస్థితులు తెలుసుకోనందుకు చాలా బాధ కలిగింది.

"ఆడిపాడే వయసులో వాడి కష్టం గురించి విని సుజల హృదయం ద్రవించింది. "ఒరేయ్! నాన్నా! నీకు ఇన్ని బరువు బాధ్యతలు ఉన్నాయని తెలవవురా." దగ్గరకు తీసుకొని తల నిమురుతూ

"బడిలో ఖాళీ సమయాల్లో నా దగ్గరకు వచ్చి కూర్చో. తెలియనివి చెబుతాను. హోం వర్క్ ఇక్కడే చేద్దువు గాని. మిగతా టీచర్లకు నేను చెబుతాలే" అంది.

- వురిమళ్ల సునంద,
ఖమ్మం
9441815722

# రాజకీయ దురంధరుడు మర్రి చెన్నారెడ్డి

## జనవరి 13...మర్రి చెన్నారెడ్డి జయంతి

మర్రి చెన్నారెడ్డి (జనవరి 13, 1919 – డిసెంబర్ 2, 1996) భారత జాతీయ కాంగ్రెసు పార్టీకి చెందిన రాజకీయ నాయకుడు. 1978 నుండి 1980 వరకు, 1989 నుండి 1990 వరకు రెండు పర్యాయాలు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఉత్తర ప్రదేశ్ గవర్నర్‌గా (1974–1977), పంజాబ్ గవర్నర్ (1982–1983), గవర్నర్‌గా కూడా పనిచేశారు. ఫిబ్రవరి 1992 నుండి మే 1993 వరకు రాజస్థాన్, 1993 నుండి ఆయన మరణించే వరకు తమిళనాడు గవర్నర్‌గా ఉన్నారు . అతను ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు .అతి పిన్న వయస్కుడైన మంత్రులలో ఒకరైన ఘనత కూడా ఆయనకు ఉంది. 30 సంవత్సరాల వయస్సులో ఆంధ్ర ప్రదేశ్ మంత్రి



కావడం కూడా విశేషం.

చెన్నారెడ్డి జనవరి 13, 1919న ప్రస్తుత వికారాబాదు జిల్లా, వికారాబాదు తాలూకాలోని మార్పల్లి మండలం లోని సిరిపురం గ్రామములో శంకరమ్మ, లక్ష్మారెడ్డి దంపతులకు జన్మించారు. హైస్కూలు విద్యార్థిగా వున్న రోజులలో, ఉపన్యాస పోటీలను ఏర్పాటు చేయడం, గ్రంధాల యాలను స్థాపించడం, సేవాకార్య క్రమాలను నిర్వహించి, తోటి విద్యార్థులను ఉత్తేజ పరిచేవారు. కాలేజీలో చదువుతున్న రోజులలో సాంఘిక సేవా దళాలను ఏర్పాటు చేసి వాటికి నాయకత్వం వహించడమో, లేదా నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా జరిగే రాజకీయ మహా సభలలో ప్రతినిధిగా పాల్గనడమో చేస్తూ ఉండేవారు.

చిన్ననాటినుండి వైద్యవత్తిని చేబట్టాలనే ఆకాంక్ష బలంగా ఉండేది. చివరకు తన 22వ ఏట ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎం.బి.బి.యస్ పట్టా తీసుకొనడం ద్వారా ఆయన ఆశయం సిద్ధించింది. రాష్ట్ర ప్రభుత్వ శాఖలో వైద్యులుగా నియమింప బడ్డారు. ఉద్యోగంలో ప్రవేశించిన రెండు నెలలలోనే ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి హైదరాబాదు లో స్వతంత్రంగా రెండు వైద్యాల యాలను నెలకొల్పి వైద్యం చేయడం ప్రారంభించారు. రెండు సంవత్సరాలకు ఆ రెండు చికిత్సాలయాలను మూసివేసి, తన జీవితాన్ని పూర్తిగా దేశ రాజకీయాలకు అంకితం చేశారు.

గాంధీజీ పిలుపు మేరకు 1935లో ఆంధ్రమహాసభలో పాల్గన్నారు. అది ఆయన రాజకీయ అరంగేట్రం. కార్యకర్తగా, సమావేశకర్తగా, ఖాదీ ప్రచారకులుగా, గాంధేయులుగా, విద్యార్థి నాయకులుగా, ఆంధ్ర విద్యార్థి కాంగ్రెస్ వ్యవస్థాపకులుగా అనేక స్థాయిల్లో పనిచేసి అనుభవాన్ని సంపాదించారు. 1938లో జైలు శిక్షను అనుభ వించారు. చెన్నారెడ్డి 1941లో ఎం.బి.బి.ఎస్ డిగ్రీ పొందారు. వరంగల్‌లోని గాంధీ ఆసుపత్రిలో డాక్టర్ గా పని చేశారు. తర్వాత రోజుల్లో ఆంధ్ర యువజన సమితి, విద్యార్థి కాంగ్రెసును స్థాపించారు. అనేక విద్యార్థి, యువత, విద్యా, అక్షరాస్యత, సాంస్కఅతిక సంస్థలలో చురుకుగా పాల్గనే వారు. ఒక వారపత్రికకు రెండు సంవత్సరాల పాటు సంపాద కత్వము వహించారు. అనేక పత్రికలలో వ్యాసాలు కూడా ప్రచురించారు. చెన్నారెడ్డి అప్పటి హైదరాబాదు రాష్ట్రములోని స్వాతంత్ర్యోద్యమములో పాల్గన్నారు. 1942లో ఆంధ్ర మహాసభ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

1946లో జరిగిన రాష్ట్ర స్టేట్ కాంగ్రెసు మహాసభకు చెన్నారెడ్డి ఆహ్వాన సంఘ కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. చివరకు ఈ స్టేట్ కాంగ్రెసు అధ్వర్యాన్నే, హైదరాబాద్ ప్రజలు నిజాం నిరంకుశ పరిపాలనను ఎదుర్కొని పోరాడారు. నిజాం మీద సాగించిన ఈ పోరాటాన్ని అహింసాయుత పద్ధతిని సాగించాలని డాక్టరు చెన్నారెడ్డి అభిమతం. ఆ సందర్భంలో ఆయన ఢిల్లీ వెళ్ళి పండిట్ జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ తదితరులను కలుసుకుని వచ్చారు. మహాత్మాగాంధీ. ఆశీస్సులను కూడా పొందారు. ఆయన అనేక సంవత్సరాలు ఆంధ్రా ప్రావిన్స్ కాంగ్రెస్ కమిటీకి ప్రధాన కార్యదర్శిగా, 30 సంవత్సరాలు పిసిసి వర్కింగ్ కమిటీ సభ్యునిగా ఉన్నారు .

హైదరాబాదు స్వతంత్ర్య పోరాటం ఉధఅత రూపం దాల్చడంతో, నిజాం ప్రభుత్వం నాయకులందరినీ అరెస్టు చేసింది. అరెస్టు అయిన నాయకులలో చిన్నవాడైన చెన్నారెడ్డి కూడా ఉన్నారు. చర్చల ఫలితంగా విడుదలై, స్టేట్ కాంగ్రెస్ నాయకులందరు హైదరాబాదు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలకు వలస వెళ్ళి, అక్కడనుండి ఉద్యమం సాగించారు. ఆ సమయంలో చెన్నారెడ్డి విజయవాడ వచ్చి, "హైదరాబాదు" అనే వారపత్రికను నిర్వహిస్తూ, హైదరాబాదు ప్రజలు సాగిస్తున్న స్వాతంత్ర్య పోరాటాన్ని ఉధఅత పరిచారు.

ఆ సమయంలో భారత ప్రభుత్వం కలుగజేసుకుని నిజాంపై పోలీసు చర్యలను తీసుకుని, హైదరాబాదు సంస్థానాన్ని ఇండియాలో అంతర్భాగంగా విలీనం చేసింది. దానితో ఇండియా పార్లమెంటుకు హైదరాబాదు రాష్ట్రంలోని కొందరిని ప్రజా ప్రతినిధులుగా భారత ప్రభుత్వం తీసుకొనడం జరిగింది. ఆనాటి పార్లమెంటు సభ్యులలో చెన్నారెడ్డి కూడా ఒకరు. పార్ల మెంటులో హైదరాబాదు లోని విషమ సంఘటనలను, పరిస్థితులను గురించి చెన్నారెడ్డి చేసిన ప్రసంగాలు నెహ్రూ, రాజాజీల వంటి వారిని ఆకర్షించాయి. పర్యవసానంగా చెన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీ విప్‌గా ఎన్నుకో బడ్డారు.

ఇంతలో 1952లో దేశమంతటా ప్రప్రథమంగా వయోజన వోటింగు పద్ధతిని జనరలు ఎన్నికలు జరిగాయి. చెన్నారెడ్డి హైదరాబాదు రాష్ట్ర శాసన సభకు ఎన్నుకో బడ్డారు. తర్వాత బూర్గుల మంత్రివర్గంలో ఆహార, వ్యవసాయ శాఖలమంత్రిగా తీసుకోబడి, ఇండియన్ డెలిగేషనుకు నాయకత్వం వహించి, 1953, 1955 సంవత్సరాలలో విదేశాలు పర్యటించారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగిన తర్వాత సంజీవరెడ్డి, బ్రహ్మానందరెడ్డి మంత్రి వర్గాలలో కూడా చెన్నారెడ్డి మంత్రిగా పనిచేశారు. ఆంధ్ర రాష్ట్రంతో తెలంగాణ విలీనాన్ని వ్యతిరేకించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పెద్ద మనుషుల ఒప్పందంపై సంతకం చేసిన తెలంగాణ ప్రాంత నేతలలో ఒకరు . డాక్టర్ రెడ్డి 1967లో ఇందిరా గాంధీ కేంద్ర మంత్రివర్గంలో ఉక్కుశాఖ మంత్రిగా తీసుకో బడ్డారు.

ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణ ప్రజలు సాంఘిక ఆర్థిక విద్యా రంగాలలో వెనుకబడి యుండడాన్ని డాక్టరు చెన్నారెడ్డి సహించలేక పోయారు. ఏప్రిల్ 1968 లో కేంద్ర మంత్రివర్గం నుండి రాజీనామా చేసారు. 1968లో ఢిల్లీ నుండి హైదరా బాదుకు తిరిగి రాగానే "తెలంగాణ ప్రజా సమితి" అనే పార్టీని నెలకొల్పి, ప్రత్యేక తెలంగాణ నిర్మాణం కొరకు పోరాటం సాగించారు. ఉద్యమాన్ని రాజకీయం చేసేందుకు చెన్నారెడ్డి తెలంగాణ ప్రజాసమితి అధ్యక్షుడయ్యారు. విభజనకు మద్దతిచ్చే ఆ పార్టీ 11 లోకసభ స్థానాలను (14 స్థానాల్లో) గెలుచు కోవడం ద్వారా ప్రజా ఆదరణ పొందింది. ఉత్తర ప్రదేశ్ (1970ల మధ్యలో రాష్ట్రపతి పాలన సమయంలో), రాజస్థాన్, పంజాబ్, తమిళనాడు మరియు పాండిచ్చేరి గవర్నర్‌గా కూడా ఉన్నారు. 1971లో సిక్స్ పాయింట్ ఫార్ములా రూపొందించిన ఘనత ఆయనదే. 1972లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు జరిగినప్పుడు కాంగ్రెస్ మేనిఫెస్టోలో 'న్యూ డీల్ ఫర్ తెలంగాణ'గా చేర్చారు.

డాక్టరు చెన్నారెడ్డి శక్తి సామర్థ్యా లను గుర్తించిన ఇందిరా గాంధీ, ఆయనను ఉత్తరప్రదేశ్ గవర్నరుగా నియమించగా, 1974 అక్టోబరు 24వ తేదీన పదవీ స్వీకారం చేశారు.1977 అక్టోబరులో గవర్నరు పదవివి రాజీనామా చేసి హైదరాబాదుకు తిరిగి వచ్చారు. దేశ పరిస్థితులను, వివిధ రాజకీయ పక్షాల తీరు తెన్నులను పరిశీలించారు. చివరకు కాంగ్రెసు (ఐ) పార్టీని తమ పార్టీగా నిర్ణయించుకున్నారు. 1978 జనవరి 18 వ తేదీని రాష్ట్రకాంగ్రెసు (ఐ) అధ్యక్ష పదవిని స్వీకరించారు. 1978 ఫిబ్రవరిలో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో డాక్టరు చెన్నారెడ్డి కఅషి వలన కాంగ్రెస్ (ఐ) పార్టీ 180 స్థానాలు గెలుచు కొన్నది. అత్యధిక సంఖ్యాబలం గల కాంగ్రెస్ (ఐ) పార్టీ తరుపున డాక్టరు చెన్నారెడ్డి గారు 1978 మార్చి 6వ తేదీని ముఖ్యమంత్రి పదవిని అలంక రించారు. డిసెంబర్ 2,1996న చెన్నారెడ్డి మరణించారు. చెన్నారెడ్డి సమాధి హైదరాబాదులో ఇందిరా పార్కు ఆవరణలో ఉంది.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# వైష్ణవాలయాల్లో ఘనంగా తిరుప్పావై

## రేపు గోదాకళ్యాణంతో ముగియనున్న ధనుర్మాసం

వైష్ణవాలయాల్లో ధనుర్మాస ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. నిత్యం ఆలయాల్లో తిరుప్పావై ప్రవచనాలు సాగుతున్నాయి. ధనుర్మాసం చివరి అంకానికి చేరుకుంది. 14న భోగిరోజే గోదాకళ్యాణం నిర్వహిస్తారు. గోదా కళ్యాణాలకు ప్రత్యే ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు అన్ని ఆలయాల్లో ఏర్పాట్లు చేశారు. ధనుర్మాసంలో వైష్ణవాలయాల్లో గోదాదేవి విరచిత తమిళ పాశురాలు వినిపిస్తుంటాయి. ఉత్తరాయణం ముందు వచ్చే ధనుర్మాసం దేవతలకు బ్రాహ్మీ సమయం. శ్రీరంగనాథుడి భక్తురాలైన గోదాదేవి నెల రోజుల పాటు రోజుకో పాశురం చొప్పున కృష్ణలీలల్ని కీర్తిస్తూ శ్రీవ్రతం ఆచరించింది. ఈ 30 పాశురాలు 'తిరుప్పావై' పేరుతో ప్రఖ్యాతి గాంచాయి. తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరులో గోదాదేవి ఆలయం మధురభక్తిని నేటికీ చాటుతోంది. ధనుర్మాసం సందర్భంగా ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. గోదాదేవి జన్మనక్షత్ర సమయంలో ఇక్కడ జరిగే రథోత్సవం, గోదాకల్యాణం వైభవంగా జరుగుతాయి.. ఈ ఆలయం నుంచి ఏటా బ్రహ్మోత్సవాల సమయంలో తిరుమలేశుడికి పూలహారాలు పంపించడం ఆనవాయితీ. మాసాల్లో మార్గశీర్షం నేను అని శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీతలో చెబుతాడు. తమిళనాడు లోని శ్రీవిల్లిపుత్తూరుకు చెందిన విష్ణుచిత్తుడనే శ్రీరంగడి భక్తుడికి గోదాదేవి పసిబాలికగా ఉన్నప్పుడు దొరికింది. చిన్నప్పటి నుంచి ఆమెకు రంగడంటే వల్లమాలిన ప్రేమ. స్వామివారికి సమర్పించమని తన తండ్రి ఇచ్చిన పూలహారాలను ముందు తాను ధరించి స్వామికి ధరింపజేసేది గోదా! చివరకు శ్రీరంగడిని మనువాడి తన జన్మను చరితార్థం చేసుకుంది. తిరుమల శ్రీనివాసుడి సన్నిధిలో ధనుర్మాసమంతా సుప్రభాత సేవలో గోదాదేవి పాశురాలు ఆలపిస్తున్నారు. గోదాదేవి కృష్ణభక్తికి ప్రతీకగా శ్రీవారి పవళింపు సేవ రజత కృష్ణస్వామి మూర్తికి నిర్వహిస్తారు. ఈ ఆలయంలో శనివారం గోదా కళ్యాణం అత్యంత రమణీయంగా నిర్వహిస్తారు. తెలంగాణతో పాటు, అనేక వైష్ణవాలయాల్లో గోదాకళ్యాణ ఏర్పాట్లు చేశారు. ఆదిత్యుడు ధనస్సు రాశిలో ప్రవేశించి..



మళ్లీ మకర రాశిలోకి వెళ్లే వరకూ ఉన్న సమయమే ధనుర్మాసం. సూర్యుడు ఏడాదిలో ప్రతి నెలా ఒక్కో రాశిలో సంచరిస్తుంటాడు. సౌరమానం ప్రకారం సూర్యుడు ఏ రాశిలో ఉంటే.. ఆ నెలను ఆ రాశి పేరుతో పిలుస్తారు.మార్గశిరంలోనే ధనుర్మాసం ప్రారంభం అవుతుంది. అప్పటి నుంచి వైష్ణవాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతుంటాయి. ధనుర్మాసంలో.. తెల్లవారుజాము నుంచే పండగ వాతావరణం నెలకొంటుంది. సంక్రాంతికి ముందే ధనుర్మాసం రావడంతో పొద్దుపొడవక ముందే కళ్లాపి చల్లడం, ముగ్గులు వేయడం, వూళ్లొని ఏదో ఆలయానికో తరలి వెళుతుంటారు.

# కోడిపందాల వైపే ధ్యాస : సందడిగా పల్లెలు

పండగ సమీపిస్తున్న వేళ కొందరి ధ్యాసంతా కోడిపందాలపైనే ఉంది. పందాలకు అనుకలంగా నిర్ణయం లేదా అన్నదే ఇప్పుడు చర్చ సాగుతోంది. ఏటా పందాలపై ప్రభుత్వ నిర్ణయం ఎలా ఉంటుందో అన్న ఎదురుచూపులు షరా మామూలుగా మారాయి. సంప్రదాయ పందేలకు అడ్డు చెప్పబోదన్న ఆశతో చాలామంది నిర్వాహకులు ఉన్నారు. ఏటా పశ్చిమగోదావరి జిల్లాలో 450 నుంచి 500కుపైగా బరులు ఏర్పాటవుతాయి. సంక్రాంతి మూడు రోజులూ కోట్ల రూపాయల విలువైన పందేలు కడతారు. అయితే పోలీసులు కఠినంగగా వ్యవహరించడంతో ఈసారి కచ్చితంగా కోడిపందేలు లేనట్టేనని కొందరు అంచనా వేస్తుంటే, పండగ దగ్గర పడేసరికి తమకు వాతావరణం సానుకూలం అవుతుందని మరికొందరు ధీమాతో ఉన్నారు. నిజానికి, ఈసారి పెద్దఎత్తున పందేం ఆడేందుకు నిర్వాహకులు సిద్ధమయ్యారు. గత రెండేళ్ఉలగా కరోనా కారణంగా అంతగా కోడి పందెం సాగలేదన్న అభిప్రాయం వారిలో ఉంది. దీంతో, పండగకు రెండు నెలల ముందునుంచే, జిల్లాలో పెద్ద పెద్ద బరులు ఏర్పాటు చేయడం మొదలయింది. నిర్వాహకులు జాతి పుంజులపై లక్షల రూపాయలు ఖర్చుపెట్టి కొన్నారు. భీమవరం, ఉండి, పాలకొల్లు, ఆకివీడు, కాళ్ల, వీరవాసరం, కొణితివాడ, ఆచంట, పెనుమంట్ర, నర్సాపురం, మొగల్తూరు, యలమంచిలి, కలగంపూడి, జంగారెడ్డిగూడెం, కొవ్వూరు, గణపవరం, ఉంగుటూరు ప్రాంతాల్లో పందేం కోళ్లకు ప్రత్యేకంగా తర్ఫీదు ఇస్తున్నారు.

## రాజీనామా యోచనలో సోమేశ్ కుమార్?

**అమరావతి,జనవరి12(ప్రజామంటలు):** తెలంగాణ హైకోర్టు ఆదేశాలతో రిలీవ్ అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిన తెలంగాణ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ ఏపీ సీఎం జగన్‌తో భేటీ అయ్యారు. దాదాపు గంట పాటు ఈ భేటీ సాగింది. మీడియాతో మాట్లాడేందుకు సోమేష్ విముఖత వ్యక్తం చేశారు. తాజా పరిణామాలపై జగన్ సోమేష్‌ను అడిగి తెలుసుకున్నట్లు తెలిసింది. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డికి రిపోర్ట్ చేసిన అనంతరం సోమేష్ సీఎం జగన్ దగ్గరకు వెళ్లారు. సోమేష్‌కుమార్ జీఏడీలో రిపోర్ట్ చేసి స్వచ్ఛందంగా పదవీ విరమణ చేసేందుకు రాజీనామా లేఖను ఇవ్వాలని సోమేష్‌కుమార్ డిసైడ్ అయినట్లు సమాచారం. రాజీనామా అనంతరం తెలంగాణ ప్రభుత్వ ప్రధాన సలహాదారుగా సోమేష్‌కుమార్‌ను నియమిస్తారని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం సీఎస్ స్థాయి పోస్టులేమీ ఖాళీగా లేవు. ప్రస్తుత ఏపీ సీఎస్ జవహర్ కూడా 2024 జూన్ వరకూ ఈ పోస్టులో కొనసాగేందుకు ఛాన్స్ ఉంది. సీఎంవోలో ఇతర ప్రధాన పోస్టులు కూడా గతేడాది నవంబర్‌లోనే.. అంటే ఇటీవలే భర్తీ కావడంతో సోమేష్ కుమార్‌కు సీఎస్ స్థాయి పోస్టు ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సోమేష్ అంతకంటే తక్కువ స్థాయి పోస్టుల్లో విధులు నిర్వర్తించేందుకు సిద్ధంగా లేరు. దీంతో.. రాజీనామా చేసి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన సలహాదారుగా బాధ్యతలు స్వీకరించడమే మేలనే అభిప్రాయంలో సోమేష్ కుమార్ ఉన్నట్లు తెలిసింది.

## సిఎం జగన్‌తో సోమేశ్ కుమార్ భేటీ

### తాజా పరిస్థితులు వివరిస్తూ రిపోర్ట్

**అమరావతి,జనవరి12(ప్రజామంటలు):** ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డితో తెలంగాణ మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ భేటీ అయ్యారు. తాడేపల్లి సీఎం క్యాంప్ కార్యాల యంలో దాదాపు గంటసేపు జగన్‌తో భేటీ అయ్యారు. సోమేశ్ కుమార్‌తో ఏపీ సీఎస్ జవహర్ రెడ్డి కూడా ఉన్నారు. సిఎంతో తాజా పరిస్థితులను వివరించినట్లు సమాచారం. అంతకుముందు విజయవాడ ఎయిర్



పోర్ట్ లో మాట్లాడిన సోమేశ్ కుమార్.. ప్రభుత్వ అధికారిగా ఏపీ ప్రభుత్వం తనకు ఏ బాధ్యత ఇచ్చినా నెరవేరుస్తానని అన్నారు.. డీవోపీటీ అదేశాల మేరకే తాను ఏపీ ప్రభుత్వానికి రిపోర్టు చేస్తానని చెప్పారు. సోమేశ్ కుమార్‌కు ఏపీ క్యాడర్‌కు వెళ్లాలని ఇటీవల తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. తెలంగాణకు సోమేశ్ కుమార్ కేటాయింపును రద్దు చేసిన ధర్మాసనం.. సర్టి÷డ్ కాపీ అందిన వెంటనే ఏపీకి వెళ్లాలని ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర విభజన సమయంలో సోమేశ్ కుమార్‌ను కేంద్రం ఏపీకి కేటాయించింది. అయితే కేంద్రం ఉత్తర్వులపై ఆయన క్యాట్?ను ఆశ్రయించడంతో 2016లో సోమేశ్ కుమార్ తెలంగాణలో కొనసాగేలా హైదరాబాద్ క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. క్యాట్ ఉత్తర్వులతో అప్పటి నుంచి సోమేశ్ తెలంగాణలోనే కొనసాగుతూ వచ్చారు.

## విఐపిల అద్దె గదులకు మాత్రమే పెంచాం

### అద్దె పెంపుపై టిటిడి ఇవో ధర్మారెడ్డి వివరణ

**తిరుమల,జనవరి12(ప్రజామంటలు):** తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే సామాన్య భక్తులు బస చేసే అద్దె గదుల అద్దె ఏమాత్రం పెంచలేదని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి స్పష్టం చేశారు. వీఐపీల కోసం కేటాయించే గదుల్లో వ్యత్యాసం లేకుండా చేసేందుకే నారాయణగిరి, ఎస్వీఆర్‌హెచ్, స్పెషల్ టైప్ విశ్రాంతి గృహాలను ఆధునీకరించి తగిన అద్దె నిర్ణయించామని పేర్కొన్నారు. తిరుమల అన్నమయ్య భవనంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుమలలో సామాన్య భక్తులపై అధిక భారం మోపారని కొన్ని ప్రసార మాధ్యమాల్లో జరుగుతున్న దుష్ప్రచారాన్ని భక్తులు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. తిరుమలలో మొత్తం 7500 గదులు ఉన్నాయని, వీటిలో సామాన్య భక్తుల కోసం రూ.50/-, రూ.100/- అదెగల గదులు సుమారు 5 వేల వరకు ఉన్నాయని వివరించారు. ఇటీవల ఈ గదుల్లో గీజర్, ఫర్నీచర్, ఎలోరింగ్ తదితర ఆధునీకరణ పనులు చేపట్టామని తెలిపారు. వీటిని భక్తులకు అత్యంత సౌకర్యవంతంగా తీర్చిదిద్దామని, ఇందుకోసం విద్యుత్ చార్జీలు, ఇతర నిర్వహణ ఖర్చులకుగాను రోజుకు రూ.250/- వ్యయం అవుతోందని చెప్పారు. సామాన్య భక్తుల కోసం రూ.100 కోట్లతో పిఏసి-5 నిర్మిస్తున్నట్టు తెలిపారు. వీఐపీలకు కేటాయించే నారాయణగిరి-1, 2, 3, 4 విశ్రాంతి గృహాలు, ఎస్వీఆర్‌హెచ్, స్పెషల్ టైప్, వివిఆర్‌హెచ్ విశ్రాంతి గృహాల్లోని మొత్తం 170 గదులను గీజర్, ఏసీ, ఉడెన్ కాట్, దివాన్ తదితర వసతులతో రూ.8 కోట్లతో ఆధునీకరించినట్టు వెల్లడించారు.

## శబరిలో ప్రసాదాల విక్రయం నిలిపివేత

### ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డుకు కేరళ హైకోర్టు ఆదేశాలు

**తిరువనంతపురం,జనవరి12(ప్రజామంటలు):** కేరళలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శబరిమల ఆలయంలో 'అరవణ ' ప్రసాదం విక్రయాలను నిలిపివేయాలంటూ ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు ను కేరళ హైకోర్టు ఆదేశించింది. ఈ ప్రసాదం తయారీలో ఉపయోగించే యాలకుల్లో పరిమితికి మించి రసాయనాలు




వినియోగించినట్లు ఇటీవల ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా చేపట్టిన లేబొరేటరీ పరీక్షల్లో తేలింది. ఈ యాలకుల్లో 14 రకాల రసాయనాలు మోతాదుకు మించి ఉన్నాయని ఎఫ్ఎస్-ఎస్ఏఐ నివేదికలో స్పష్టం చేసింది. ఈ నివేదిక ఆధారంగా విచారణ చేపట్టిన కేరళ హైకోర్టు.. ఆరవణ ప్రసాదం విక్రయాలను నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే రసాయన పదార్థాలతో కూడిన యాలకులు లేకుండా తయారుచేసిన ప్రసాదం విక్రయించుకోవచ్చని సూచించింది. ఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు చేసిన యాలకులతో తయారుచేసిన ప్రసాదాన్ని విక్రయించుకోవచ్చని ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డుకు స్పష్టం చేసింది.

## 60 రోజుల్లో 9వేల కార్నర్ మీటింగ్‌లు

### వర్గల్ సమావేశంలో బన్సల్ దిశానిర్దేశం

**సిద్దిపేట,జనవరి12(ప్రజామంటలు):** రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా బీజేపీ వ్యూహాలకు పదను పెడుతోంది. ఇందులో భాగంగా బీజేపీ రాష్ట్ర సంస్థాగత వ్యవహారాల ఇంచార్జ్ సునీల్ బన్సల్ రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై ఫోకస్ పెట్టారు. రాబోయే 60 రోజుల్లో 9వేల కార్నర్ మీటింగ్‌లు పెట్టాలని నేతలు టార్గెట్‌గా పెట్టుకున్నారు. తాజాగా సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం గౌరారంలో నిర్వహించిన మెదక్ పార్లమెంటు ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న సునీల్ బన్సల్.. పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. యూపీలో రెండోసారి అధికారంలోకి రావడానికి తీసుకున్న చర్యలను వివరించారు. రాష్ట్రంలో సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడానికి చేపట్టాల్సిన చర్యలను సూచించారు.

రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా నాయకులు పనిచేయాలని బన్సల్ పిలుపునిచ్చారు. యూపీలో రెండోసారి అధికారంలోకి రావడంలో సునీల్ బన్సల్ కీలకంగా వ్యవహరించారని ఎంపీ అర్వింద్ అన్నారు. రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా హైకమాండ్ ఆయనను ఇక్కడకు పంపిందని చెప్పారు. రాష్ట్రంలోని 17 ఎంపీ స్థానాలలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు వ్యూహాలు సిద్ధం చేసినట్లు అర్వింద్ ప్రకటించారు.

## ఖమ్మం జైల్లో పెడితే ..కడుపులో పెట్టి కాపాడారు

### ఉద్యమ సంఘటనను గుర్తు చేసుకున్న కెసిఆర్



**భద్రాద్రి కొత్తగూడెం,జనవరి12(ప్రజామంటలు):** భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్‌ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ ఉద్యమ రోజులను గుర్తుచేసుకున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తనను అక్రమంగా అరెస్ట్ చేసి ఖమ్మం జిల్లా జైల్లో పెట్టారని అన్నారు. అప్పుడు స్థానిక ప్రజలు ఎంతో పోరాటం చేసి తనను కాపాడుకున్నారని చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా చైతన్యవంతమైన జిల్లా అని, అందరి ఐక్య పోరాటం తోనే తెలంగాణ సిద్ధించిందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం జిల్లాకు పలు వరాలు కురిపించారు. సీఎం హామీలు ఇస్తుండగా జనం పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీనిపై స్పందించిన సీఎం.. 'ఇక్కడ కొత్త రకంగా అరుస్తున్నారు. సర్కస్ లెక్క ఇదేం అరుసుడు ' అని కామెంట్ చేశారు. కాగా జిల్లాలోని 481 గ్రామాలకు రూ.10 లక్షల చొప్పున ఇస్తామని కేసీఆర్ ప్రకటించారు. కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీ లకు 40 కోట్లు.. మణగూరు, ఇల్లందు 25 కోట్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో మైనింగ్ ఇన్సిటిట్యూషన్ ఇంజనీరింగ్ కాలేజీగా మారుస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను మంజూరు చేస్తామని చెప్పారు.

## అభిషేక్ బోయినపల్లి బెయిల్

### 20కి వాయిదా వేసిన సిబిఐ కోర్టు

**న్యూఢిల్లీ,జనవరి12(ప్రజామంటలు):** ఢిల్లీ లిక్కర్ స్కాంలో నిందితుడిగా ఉన్న అభిషేక్ బోయినపల్లి బెయిల్ పిటిషన్ ను సీబీఐ కోర్టు ఈ నెల 20వ తేదీకి వాయిదా వేసింది. ఈడీ దాఖలు చేసిన కేసుకు సంబంధించి బెయిల్ పిటిషన్‌పై రౌస్ ఎవెన్యూ కోర్టులో వాదనలు కొనసాగాయి. ఈడీ అధికారులు అభిషేక్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీబీఐ కోర్టులో హాజరు పరిచారు. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం న్యాయమూర్తి కేసు తదుపరి విచారణను ఈ నెల 20వ తేదీకి వాయిదా వేశారు. మరోవైపు.. ఢిల్లీ లిక్కర్ స్కాం, మనీలాండరింగ్ కేసులో ఈడీ శుక్రవారం దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జ్‌షీట్‌ను విచారణకు స్వీకరించడంపై ఈనెల 28న నిర్ణయం తీసు కుంటామని సీబీఐ స్పెషల్ కోర్టు తెలిపింది. శుక్రవారం దాఖలు చేసిన 13,567 పేజీల చార్జ్ షీట్?లో ఐదుగురు నిందితులు,




ఏడు కంపెనీలపై అభియోగాలు మోపినట్లు ఈడీ తరపు న్యాయవాది నవీన్ కుమార్ వివరించారు. ఇందులో రాబిన్ డిస్టిలరీస్ డైరెక్టర్ బోయినపల్లి అభిషేక్, అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డి, ఇండో స్పిరిట్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ సమీర్ మహేంద్రు, ఆప్ కమ్యూనికేషన్ ఇన్‌చార్జ్ విజయ్ నాయర్, బిజినెస్ మెన్ బినోయ్ బాబు, అమిత్ అరోరా పేర్లను ప్రస్తావించినట్లు బెంచ్ దృష్టికి తీసుకెళ్లారు.

### ఖమ్మంతో పాటు కరవు ప్రాంతాలకు

## గోదావరి జలాలు

### సీతారామ ప్రాజెక్టు పూర్తయితే సాగర్ ఆయకట్టుకు భరోసా

### భద్రాద్రి సభలో సిఎం కెసిఆర్ వెల్లడి

**భద్రాద్రికొత్తగూడెం,జనవరి12(ప్రజామంటలు):** కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసుకోవడమే కాదు.. ఖమ్మం జిల్లాతో పాటు అన్ని కరువు ప్రాంతాలకు గోదావరి నీటిని అందిస్తాం అని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేసీఆర్ మాట్లాడారు. సీతారామ ప్రాజెక్టు త్వరలోనే పూర్తవుతుందన్నారు. కృష్ణా నదిలో సరిపడా నీరు లేకపోయి నప్పటికీ, సీతారామ ప్రాజెక్టు పూర్తయితే నాగార్జున సాగర్ ఆయకట్టుకు ఢోకా ఉండదన్నారు. ఖమ్మం జిల్లా యావత్ సస్యశ్యామలంగా ఉండబోతుంది. భద్రాద్రి దేవాలయానికి సమీపంలో సీతమ్మ ఆనకట్ట కట్టుకుంటున్నాం. 37 టీఎంసీల నిల్వతో ఒక సముద్రాన్ని తలపించే విధంగా తయారు కాబోతుంది అని కేసీఆర్ తెలిపారు. కొత్తగూడెం పట్టణం నుంచి ప్రవహించే ముర్రెడు వాగును కోత నుంచి కాపాడుకుంటాం అని కేసీఆర్ పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేస్తామన్నారు. సింగరేణిలో జర్నలిస్టు సోదరులకు ఇండ్ల స్థలాలు ఇప్పిస్తాం. కొత్తగూడెం జిల్లాలోని 481 గ్రామపంచాయతీలు ఉన్నాయి. చాలా వరకు ఏజెన్సీ పంచాయతీలు ఉన్నాయి. అభివృద్ధికి నోచుకోకుండా ఉన్నాయి. గోదావరికి అవతల ఉన్న ప్రాంతంలోని వారికి 3 ఫేజ్ కరెంట్ కల్పించాం. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి నుంచి గ్రామానికి రూ. 10 లక్షల చొప్పున మంజూరు చేస్తున్నాం. ప్రజా కార్యక్రమాల కోసం నిధులను వినియోగించాలి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లందు, మణుగూరు మున్సిపాలిటీలు ఉన్నాయి. పాల్వంచ, కొత్తగూడెం మున్సిపాలిటీల్లో జనాభా అధికంగా ఉంది. ఈ రెండు మున్సిపాలిటీలకు రూ. 40 కోట్ల చొప్పున, మిగతా రెండింటికి రూ. 25 కోట్ల చొప్పున ప్రత్యేక ఫండ్ మంజూరు చేస్తున్నాం అని కేసీఆర్ ప్రకటించారు. హెలికాప్టర్ ద్వారా మహబూబాబాద్ నుంచి కొత్తగూడెంకు వచ్చిన సీఎం కేసీఆర్ జిల్లా నేతలు, అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణానికి చేరుకోగా.. పోలీసుల నుంచి గౌరవ వందనం సమర్పించారు. ఆ తర్వాత కలెక్టరేట్ శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చాంబర్‌లో కలెక్టర్ అనుదీప్‌ను కుర్చీలో కూర్చుండబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కలెక్టరేట్‌ను నా చేతుల మీదుగా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ఇక నుంచి మంచి ప్రజా కార్యక్రమాలు జరిగి, ఈ జిల్లా అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలి. కొత్తగూడెంకు కొత్త కలెక్టరేట్, మెడికల్ కాలేజీ వచ్చింది. థర్మల్ పవర్ ఎలాంట్ వచ్చింది. ఇల్లందులో సింగరేణికి తొలి పునాది రాయి పడితే కొత్తగూడెం నుంచి విస్తరించి, సింగరేణి సిరుల కల్పవల్లిగా నిలిచిన గడ్డ కొత్తగూడెం ఇల్లందు గడ్డ అని కేసీఆర్ పేర్కొన్నారు. అద్భుతమైన చైతన్యం ఉన్న జిల్లా అని కేసీఆర్ తెలిపారు. కమ్యూనిస్టు విప్లవ భావాలతో అనేక ఉద్యమాల్లో పాల్గొంటూ, ప్రగతి శీల కార్యక్రమాలు చేపట్టారు. ఉద్యమ సందర్భంలో నన్ను అక్రమంగా అరెస్టు చేసి ఖమ్మం జిల్లా జైల్లో పెడితే మీరే కాపాడుకున్నారు. 33 జిల్లాలకు 33 మెడికల్ కాలేజీలను మంజూరు చేసుకున్నాం అని కేసీఆర్ వెల్లడించారు. అందులో భాగంగానే కొత్తగూడెంకు మెడికల్ కాలేజీ వచ్చింది. ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసుకుంటున్నాం. ప్రజలు డిమాండ్, ధర్నాలు చేయకుండానే కొన్ని కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. కులమతాలకు భిన్నంగా అన్ని వర్గాల సంక్షేమాన్ని కాంక్షించి కార్యక్రమాలు చేస్తున్నాం. కేసీఆర్ కిట్ వెనుక ఉన్న ఉద్దేశం ఏంటంటే.. పూర్తి మానవీయ కోణంతో ప్రవేశపెట్టాం. గర్భం దాల్చిన తర్వాత కూలీ పనులు చేసే మహిళలు.. తమ వేతనాన్ని కోల్పోతారు కాబట్టి.. ఆ వేతనాన్ని భర్తీ చేసేందుకు పలు విడతల్లో నిధులు ఇస్తున్నాం.

దేశంలో అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాం అని కేసీఆర్ తెలిపారు. కార్యక్రమంలో సీఎస్ శాంతికుమారి, మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు తాత మధు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## ఐనవోలు ట్రస్ట్ బోర్డును రద్దు చేసిన హైకోర్టు

### నేటి నుంచి ప్రారంభం కానున్న జాతర

**హనుమకొండ,జనవరి12(ప్రజామంటలు):** ప్రముఖ పుణ్యక్షేత్రం ఐనవోలు మల్లన్న ఆలయ ట్రస్ట్ బోర్డు నియామకం చెల్లదంటూ హైకోర్టు తీర్పు చెప్పింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల10న పాలకవర్గాన్ని ఏర్పాటు చేస్తూ దేవాదాయశాఖ అధికారులు ఉత్తర్వులు ఇచ్చారు. అయితే ట్రస్ట్ బోర్డు ఏర్పాటులో రూల్స్ పాటించలేదంటూ హనుమకొండకు చెందిన పైల శ్రీనివాసులు అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్? దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు నియామకం చెల్లదంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు శు క్రవారం (నుంచి ఐనవోలు మల్లన్న జాతర ప్రారంభంకానుంది. ఈసారి పాలకవర్గం లేకుండానే ఐనవోలు మల్లన్న బ్రహ్మోత్స వాలు జరగనున్నాయి. ఐనవోలు జాతర ఈనెల 13వ తేదీ నుంచి ఉగాది వరకు కొనసాగుతుంది. అయితే జాతరకు



సంబంధించిన పనులు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయి. ఆలయంలో తాగునీరు, మరుగుదొడ్లు, స్నాన వాటికలు, వసతికి సంబంధించిన సమస్యలు వేధిస్తున్నాయని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్ణయాలు తీసుకోవాల్సిన సమయంలో పాలకవర్గం లేకపోవడంతో ఏటా జాతర సమయంలో తాత్కాలికంగా ఏర్పాట్లు చేస్తూ నెట్టుకొస్తున్నారని స్థానికులు అంటున్నారు.

## సిఎస్ శాంతికుమారికి చిరంజీవి అభినందనలు

### తెలంగాణ అభివృద్ధికి దోపదపడతారంటూ ట్వీట్

**హైదరాబాద్,జనవరి12(ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన శాంతికుమారికి టాలీవుడ్ హీరో, మెగాస్టార్ చిరంజీవి అభినందనలు తెలిపారు. ఈ మేరకు చిరంజీవి ట్వీట్ చేశారు. శాంతికుమారి చిత్తశుద్ధి తెలంగాణ అభివృద్ధికి దోహదపడుతుందని మెగాస్టార్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. తెలంగాణకు తొలి మహిళా సీఎస్‌గా శాంతికుమారి నియామకం కావడం సంతోషంగా ఉందని చిరంజీవి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి శాంతికుమారి నియమితులైన సంగతి తెలిసిందే. మాజీ సీఎస్ సోమేశ్‌కుమార్ రిలీవ్ అయిన నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం 1989 బ్యాచ్ ఐఏఎస్ అధికారి శాంతికుమారిని కొత్త సీఎస్‌గా నియమించింది. ఈ



మేరకు జీఏడీ కార్యదర్శి వీ శేషాద్రి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వెనువెంటనే సీఎస్‌గా బాధ్యతలు చేపట్టిన శాంతికుమారి తన పేరుపై పలు రికార్డులను లిఖించుకున్నారు. తెలంగాణ తొలి మహిళా సీఎస్‌గా నిలిచారు. ఉమ్మడి ఏపీ మొదలు ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో సీఎస్‌గా బాధ్యతలు చేపట్టిన తొలి తెలుగు మహిళగా ఆమె రికార్డు సృష్టించారు. తనకు అప్పగించిన ప్రతి పనిని సమర్థవంతంగా పూర్తి చేస్తారని, ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తారని శాంతికుమారికి మంచి పేరున్నది.

## తెలంగాణను తాకట్టుపెట్టిన సీఎం కేసీఆర్

### - వైఎస్ఆర్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్,జనవరి12(ప్రజామంటలు):** సీఎం కేసీఆర్ తన స్వార్థ రాజకీయాలకు రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టి తెలంగాణను నిలువునా ముంచాడని వైఎస్ఆర్ టీపీ



అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఎంతోమంది ప్రాణాలను సైతం లెక్కచేయ కుండా రక్తం చిందించి పోరాడి సాధించుకున్న తెలంగాణకు నీళ్ళు, నిధులు, నియామకాల్లో అన్యాయం జరుగుతోందని చెప్పారు. రాష్ట్రం ఏర్పడి ఎనిమిదేండ్లు గడుస్తున్నా.. విభజన హామీల ఊసెత్తడం లేదన్నారు. నీటి వాటాపై మాట్లాడడం లేదని మండిపడ్డారు. కేసీఆర్ చేసింది దొంగ దీక్ష కాబట్టే నోరు విప్పడం లేదా? అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల పోరాటాన్ని ఆసరాగా చేసుకొని ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన సీఎం కేసీఆర్ ..అందిన కాడికి రాష్ట్రాన్ని దోచుకున్నారని షర్మిల ఆరోపించారు. తెలంగాణను అడుగడుగునా కొల్లగొట్టారని మండిపడ్డారు. ఇన్నాళ్లు బీజేపీకి వంత పాడిన కేసీఆర్.. తెలంగాణ సంపదను దోచుకున్నాడని....ఇప్పుడు అదే బీజేపీని తిట్టినట్లు చేసి.. దేశాన్ని కూడా దోచుకుందామని కుట్ర చేస్తున్నారని తెలిపారు. స్వార్థ రాజకీయాలకు తెలంగాణ ప్రజలు బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి, బిఆర్ఎస్ ముక్త్ భారత్ కావాలి, కెసిఆర్ ముక్త్ తెలంగాణ కావాలని షర్మిల పిలుపునిచ్చారు.

## నిజామాబాద్ సభపై ఫోకస్: కాసాని

**హైదరాబాద్,జనవరి12(ప్రజామంటలు):** టీ టీడీపీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి కాసాని జ్ఞానేశ్వర్ పార్టీ బలో పేతంపై ఫోకస్ పెట్టారు. అన్ని జిల్లాల్లోనూ క్యాడర్ బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహించిన కాసాని.. ఫిబ్రవరి మొదటివారంలో నిజామాబాద్‌లోనూ భారీ పబ్లిక్ మీటింగ్‌కు ఎలాన్ చేస్తున్నారు. అంతేకాదు..



రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తొలి టిక్కెట్ ఏ సామాజిక వర్గానికి ఇస్తారో ముందుగానే స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ తొలి టికెట్ నాయి బ్రాహ్మణులకు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత మిగతా 11 కులాల వారికి టిక్కెట్ ఇస్తామని చెప్పారు. ఖమ్మం సభ కన్నా నిజామాబాద్ మీటింగ్ విజయవంతమవుతుందని కాసాని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని చెప్పారు. సంక్రాంతిలోపు కొత్త కమిటీ వేస్తామన్న ఆయన.. ఇతర పార్టీల నాయకులు తమతో టచ్ లో ఉన్నారని చెప్పారు.

## వందేభారత్ రైలుపై రాళ్లదాడి

### ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు

**విశాఖపట్టణం,జనవరి12(ప్రజామంటలు):** తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల ప్రధాన నగరాల మధ్య ప్రారంభానికి సిద్ధమైన



వందే భారత్ ట్రైన్‌పై రాళ్ల దాడికి పాల్పడ్డ ముగ్గురు నిందితులను విశాఖ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వందే భారత్ ట్రైన్ తయారైన చెన్నై కోచ్ ఫ్యాక్టరీ నుంచి ట్రయల్ రన్‌లో భాగంగా విశాఖపట్టణానికి చేరుకుంటున్న సమయంలో కంచెరపాలెం రామ్మూర్తి పంతులు గేట్ వద్ద ముగ్గురు రాళ్లతో దాడి చేశారు. దీంతో 11,14వ కోచ్‌లకు చెందిన ఒక్కో అద్దాన్ని నిందితులు పగులగొట్టారు. అత్యాధునికమైన ఈ వందే భారత్‌కు ద్వారాల మధ్య అమర్చిన సీసీ కెమెరాల్లో దాడి దృశ్యాలను గమనించిన రైల్వే అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రైల్వే పోలీస్‌లు, స్థానిక పోలీసుల సహకారంతో ముగ్గురు నిందితులను గుర్తించారు. శంకర్, దిలీప్, చందు అనే ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిని విచారిస్తున్నారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాగా ధ్వంసమైన అద్దాల స్థానంలో రైల్వే సిబ్బంది గురువారం మరమ్మతులను చేసి కొత్త అద్దాలను అమర్చారు. వందే భారత్ రైలును ఈనెల 19 న సికింద్రాబాద్ లో ప్రధాని మోదీ ప్రారంభించాల్సి ఉండగా అనివార్య కారణాలతో వాయిదా పడిన విషయం తెలిసిందే. కాగా ఈ రైలును ఈనెల 15న సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రధాని వర్చువల్ పద్ధతిలో ప్రారంభించనున్నట్లు సమాచారం.

## మోడీ కాన్వాయ్‌లో భద్రతా లోపం

### ప్రధానిపై దండవేసేందుకు దూసుకొచ్చిన యువకుడు

**బెంగళూరు,జనవరి12(ప్రజామంటలు):** ప్రధాని మోడీ కర్నాటక పర్యటనలో భద్రతాలోపం బయటపడింది. హుబ్బళ్లిలో రోడ్ షో నిర్వహిస్తుండగా ఓ యువకుడు కాన్వాయ్ లోకి దూసుకొచ్చాడు. భద్రతా సిబ్బందిని దాటుకొని పూల దండ్ల పట్టుకుని సదరు యువకుడు



మోడీ కారు దగ్గరకు పరుగెత్తుకువచ్చాయి. మోడీ మెడలో దండ వేసేందుకు ప్రయత్నించాడు. వెంటనే అప్రమ త్తమైన భద్రతా సిబ్బంది అతన్ని పక్కకు లాగేశారు. ప్రధాని మోడీ కాన్వాయ్ లోకి యువకుడు దూసుకురావడం చర్చనీ యాంశంగా మారింది. ఈ ఘటనపై సీఎంఓ ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది.

## స్వామి వివేకానంద జయంతిలో ఆకట్టుకున్న రంగవల్లులు

**చిగురుమామిడి జనవరి 12 (ప్రజామంటలు):** రంగోలి పోటీలు జడ్పిహెచ్ఎస్ ఇందుర్తి పాఠశాల ఆవరణలో గురువారం స్వామి వివేకానంద 160వ జయంతి పురస్కరించుకొని యువసేన యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రంగోలి పోటీలలో 44 విద్యార్థులు పాల్గొనగా



గెలుపొందినటువంటి విద్యార్థులు సీనియర్ లు కే. మేఘన అండ్ టీం మేఘన కే. డి. అనూష రుచిత సృజన సెకండ్ ప్రైజ్ బి. వరలక్ష్మి అండ్ టీం బి. వరలక్ష్మి, ఏ. రమాదేవి, ఏ. జ్ఞాన శ్రీ, పి. సుస్మితబీ జూనియర్ల విభాగంలో ఫస్ట్ ప్రైజ్ ఏ. శ్రీవల్లి అండ్ టీం ఏ. శ్రీవల్లి ఎస్. స్వప్న, పి. శరణ్య, జి. సాయి వర్షిత, సెకండ్ ప్రైజ్ ఆర్. అపర్ణ, సిహెచ్. సుస్మిత, బి. అక్షిత లు ఎంపిక కాబడ్డారు. విద్యార్థిని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి, పాఠశాల చైర్మన్ ఎండి ఉస్మాన్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జనరల్ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే

**జగిత్యాల జనవరి 12 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఆసుపత్రి మొత్తం తిరుగుతూ పేషంట్ ల సమస్యలను తెలుసుకుంటూ భరోసా కల్పించారు. అనంతరం డిఎంఈ తో కాన్ఫరెన్స్ లో మాట్లాడిన ఎమ్మెల్యే ఆసుపత్రి శానిటేషన్



సరిగా చేయాలని, పేషంట్ లకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అవగాహన కల్పించాలని, ముందు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఇన్ఫెక్షన్ సోకకుండా ఉంటుందని,వైద్యులు నిరంతరం రోగుల పట్ల దృష్టి సారించాలని, వృత్తిగా గా కాకుండా బాధ్యతతో సేవ చేయాలని సూచించారు. ఆర్ఎంఓ చంద్రశేఖర్, డా. శశికాంత్ రెడ్డి, వైద్యులు, తదితరులు ఉన్నారు.

## సాహితి ఫౌండేషన్ వార్షికోత్సవం

**సికింద్రాబాద్ జనవరి 12 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ కు చెందిన సాహితి ఫౌండేషన్ 10వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ లోని ఫౌండేషన్ ప్రధాన కార్యాలయంలో సంస్థ చైర్మన్



కొమురయ్య ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అనిల్ రెడ్డి, సంస్థ చీఫ్ – కో–ఆర్డినేటర్ నామని వెంకటేష్, ఎడ్ల శనివాస్ రావు, నిత్యానంద్, రాధాకిషన్, లీగల్ న్యాయవాది మనుకొండ సుమన్, హై కోర్టు న్యాయవాదులు అరుణ, సుచిత్ర, సంస్థ ప్రతినిధులు దీపిక, పల్లవి లు పాల్గొన్నారు.

## జనగామలో స్వామి వివేకానంద 160వ జయంతి

**జనగామ జనవరి (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా కార్యాలయంలో స్వామి వివేకానంద 160 జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి మాట్లాడుతూ.... స్వామి వివేకానంద యువతకు ఆదర్శప్రాయుడని,



తన సూక్తులతో యువతను చైతన్య పరిచి సక్రమమైన మార్గం లో నడిపించారన్నారు. దేశ సంస్కృతిని ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుడుగుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు సౌడ రమేష్, శివరాజ్ యాదవ్, నియోజకవర్గం కన్వీనర్ బల్ల శ్రీనివాస్, దళిత మోర్చా పట్టణ అధ్యక్షులు హరీష్, బిక్షపతి, పట్టణ ప్రధాన కార్యదర్శి సంపత్, చందు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద జయంతి వేడుకలు

**హుస్నాబాద్ జనవరి 12 (ప్రజామంటలు):** ఆధ్యాత్మిక గురువు, హిందూ యోగి స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఈ రోజు బీజేపీ హుస్నాబాద్ పట్టణ శాఖ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, బొమ్మ శ్రీరాం చక్రవర్తి



వివేకానంద స్వామి చిత్ర పటానికి పూల మాల వేసి, నివాళులు అర్పించారు. ఆయన ఈ దేశానికి చేసిన సేవలను స్మరిస్తూ, యువత ఆయన యొక్క ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, కౌన్సిలర్ కోమటి స్వర్ణలత–సత్యనారాయణ, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ జనగామ వేణు గోపాల్ రావు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి సతీష్, పట్టణ ప్రధాన కార్యదర్శి తోట సమ్మయ్య, ఉపాధ్యక్షులు బోగా మహేష్కర్, పోలోజు రవీందర్, కోశాధికారి అకోజు అరుణ్ కుమార్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్, ప్రధాన కార్యదర్శి గాదాసు రాంప్రసాద్, ఉపాధ్యక్షులు బొడిగె వెంకటేష్, బీజేవైయం పట్టణ అధికార ప్రతినిధి అశాడపు శ్రీనివాస్, కార్యదర్శి అబ్బిడి లింగారెడ్డి, బీజేపీ నాయకులు వంగర మల్లేశం, అక్కు శ్రీనివాస్, జున్నోజు శ్రీకాంత్, భూక్యా నవీన్ నాయక్, గుగులోతు రాజ్ నాయక్, చొక్కాం గణేష్, నాయకులు పాల్గొన్నారు.

### జెండా ఊపి బీఎస్పీ ర్యాలీ ప్రారంభించిన

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ నిషాని రామచంద్రం


**మానకొండూర్ జనవరి 12 (ప్రజామంటలు):** బహుజన్ సమాజ్ పార్టీ మానకొండూర్ అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో బెజ్జంకి మండల కేంద్రంలో ఈరోజు బైక్ ర్యాలీ నిర్వహించగా ముందుగా అంబేద్కర్ విగ్రహం దగ్గర జెండా ఊపి బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ నిషాని రామచంద్రం ర్యాలీ ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల, పోలీస్ స్టేషన్, తాసిల్దార్ కార్యాలయం , శివాజీ చౌరస్తా, అంగడి బజార్, యాదవ కాలనీ, గౌడ కాలనీ, బస్టాండ్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మోహన్ కుమారి మాయావతి జన్మదినదిన రోజును పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జరుగుతున్న జనకల్యాణ్ దివస్ ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఈరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం బైక్ ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పరిపాలన వలన రాష్ట్రం 100 సంవత్సరాలు వెనక్కి పోయిందని అన్నారు. తెలంగాణలో దొరల రాజ్య%శీ% మూలంగా బహుజన కులాలకు భూములు రాలేవన్నారు ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు రాలేవు అన్నారు. ఉద్యోగాలు లేని నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేవన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు నిరుద్యోగులు పేద ప్రజలు అందరూ అనేక రకాలుగా నష్టాలలో కష్టాలలో ఉన్నారని అన్నారు. బహుజన కులాల బతుకులు బాగుపడాలంటే తెలంగాణలో బహుజన రాజ్యం రావాలని అన్నారు బహుజన రాజ్య స్థాపన కోసం సమాజంలో అన్ని వర్గాల ప్రజలు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో బహుజన రాజ్య స్థాపన కోసం బహుజన్ సమాజ్ పార్టీతో కలిసి రావాలని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర చేస్తుందని అన్నారు. భారత రాజ్యాంగం రద్దయితే సమాజంలో అన్ని వర్గాల



ప్రజలు బానిసత్వంలోకి పోతున్నారని అన్నారు బహుజన ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత దేశ ప్రజలందరూ మీద ఉందని. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కి బాలకిషన్, అసెంబ్లీ అధ్యక్షులు భువనగిరి ప్రభాకర్, ఉపాధ్యక్షులు మాతంగి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి నిషాని రాజమల్లు, కోశాధికారి ఏగోలపు వెంకన్న, అసెంబ్లీ ఇన్చార్జులు కుమ్మరి సంపత్, ఏనుగుల లింగన్న, బెజ్జంకి మండల కన్వీనర్ లింగాల శ్రీనివాస్, ఇల్లంతకుంట మండల కన్వీనర్ భూమేష్ గౌడ్, తిమ్మాపూర్ మండల కన్వీనర్లు గుర్రం సత్యనారాయణ, మానకొండూరు మండల కన్వీనర్ ఆర్ ఎల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో ప్రియాంక గాంధి జన్మదిన వేడుకలు

**జనగామ జనవరి 12 (ప్రజామంటలు):** మాజీ టీపీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధి జన్మదిన వేడుకలు జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, జనగామ మండల అధ్యక్షుడు కొన్నె మహేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో చంపహిల్స్ లోని మాతా శిశు ఆసుపత్రిలో పాలు, పండ్లు బ్రెడ్ లు పంపిణీ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిసాన్ సెల్ జనగామ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారాయణ రెడ్డి, జనగామ జిల్లా నాయకులు ఉడత రవి యాదవ్ పాల్గొని మాట్లాడుతూ పొన్నాల లక్ష్మయ్య హయాంలో ఏర్పాటు చేసిన మాత శిశుకేంద్ర వద్ద ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. ఇందిరమ్మ కలల్ని నెరవేర్చడానికి వచ్చిన ప్రతిరూపం ప్రియాంక గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా నాయకులు బడికే కృష్ణస్వామి, కట్ట కృష్ణ, పంపర మల్లేశ్, ఓబీసీ సెల్ రాష్ట్ర కో కోఆర్డినేటర్ కర్రె రాజశేఖర్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మాజిద్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, వడ్లకొండ మాజీ ఎంపీటీసీ నామాల విమల రవీందర్ గౌడ్, గోపిరాజుపల్లి గ్రామ అధ్యక్షుడు నర్సిరెడ్డి, జనగామ మండల ప్రధాన కార్యదర్శి సలేంద్ర శ్రీనివాస్, జనగామ మండల వైస్ ప్రెసిడెంట్ మధు, రఘునాథ్ పల్లి మండల అధ్యక్షుడు ఎస్.సి. సెల్ కడారి నగేష్, పసరమట్ల గ్రామ అధ్యక్షుడు నారాయణ, ఎల్లంల



గ్రామ అధ్యక్షుడు బిర్రు నరసింహులు, పెంబర్తి వార్డు మెంబర్ చలం కుర్రెముల రవి, మొర్తల ప్రభాకర్, తోటపెల్లి రాజిరెడ్డి, మైనార్టీ సెల్ నాయకులు జాఫర్ షరీఫ్ జయ మల్లేశ్, నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ ఫయాజ్, చింతకింది వేణుమాధవ్, సౌడ మహేష్, చింతకింది నరేష్, బత్తిని నిఖిల్, బెజడి హరీష్, బిర్రు రాజు పాల్గొన్నారు.

## వివేకానందుని ఆశయాలను నెరవేర్చాలి

రామ కిష్టయ్య సంగన భట్ల

**ధర్మపురి జనవరి 12 (ప్రజామంటలు):** విశ్వ విఖ్యాత ఆధ్యాత్మిక వేత్త స్వామి వివేకానంద ఆశయాలను యువత ఆచరణలో పెట్టి, ఆయన బోధనలను అలవర్చు కావాలని పలువురు వక్తలు కోరారు. గురువారం వివేకానందుని జయంతి సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదివిన ధర్మపురికి చెందిన 1981 ఎసెస్సి మిత్ర బృందం ఆధ్వర్యంలో మున్సిపల్ సహకారంతో మేము 2003 లోనిర్మించుకున్న వివేకానందుని విగ్రహానికి ఘనంగా జయంతోత్సవం కన్వీనర్ జక్కు రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. మున్సిపల్ ఛైర్ పర్సన్ సంగి సత్తెమ్మ, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ ఇందారపు రామన్న,మున్సిపల్ కమిషనర్ రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు సంగనబట్ల దినేష్, కౌన్సిలర్స్ యూనుస్, వేముల నాగలక్ష్మి, జక్కు పద్మ,గుర్రాల సుధాకర్ మరియు 1981 ఎసెసి మిత్ర బృందం సభ్యులు పాల్గొన్నారు. ధర్మపురి మండలం దోంతాపూర్ గ్రామంలో గల స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణ యందు స్వామి వివేకా నందుడి జయంతి వేడుకలను గురువారం ఉదయం ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానందుడి జీవిత చరిత్రను పిల్లలకు పాఠశాల ఉపాధ్యాయులు వివరించారు. తదుపరి స్వామి వివేకానందుడి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భట్టారి రాజేషం, ఉపాధ్యాయ సిబ్బంది గజెల్లి సునీత, బండారి సతీష్, చుంచుకాల సింధూజ విధ్యారులు పాల్గొన్నారు. నక్కల పేటలో ఎస్ఎస్ మోడల్ స్కూల్లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినులు మరియు



ఉపాధ్యాయురాలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులు వేయడం జరిగింది . దీనిలో గెలుపొందిన వారికి నక్కల పేట గ్రామ సర్పంచ్ మొగిలి శేఖర్ గారు బహుమతులు అంద జేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చల్ల శ్రీనివాస్ మరియు పాఠశాల అధ్యాపక బృందం గ్రామ ప్రజలు పాల్గొన్నారు. మండలంలోని నెరెళ్ళ గ్రామంలో వివేకానంద విగ్రహానికి న్యాయవాదులు జాజాల రమేష్ ఒరగంటి చంద్రశేఖర్ బీసీ నేత పురంశెట్టి సుధాకర్ యువజన సంఘం నేత బొంకంటి లిట్టు పూల మాల వేసి నివాళులర్పించారు. పలు గ్రామాలలో వివేకానందుని నివాళులు అర్పించారు.

## అక్షర సూర్యుడు అలిశెట్టి ప్రభాకర్

### జగిత్యాలలో ఘనంగా అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్పర్సన్

**జగిత్యాల జనవరి 12 (ప్రజామంటలు):** తెలంగాణ అక్షర సూర్యుడు అలిశెట్టి ప్రభాకర్ అని, ఆయన రచనలు ముందు తరాలకు అక్షర కర దీపికలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్పర్సన్ డా. బోగ శ్రావణి ప్రవీణ్ అన్నారు. జిల్లా కేంద్రం అంగడిబజార్లో ఉన్న అలిశెట్టి విగ్రహం వద్ద అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతిని పురస్కరించుకొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... అలిశెట్టి ప్రభాకర్ సాహిత్యం సమాజహితాన్ని కోరిందని, సమాజ రుగ్మతలు రూపుమాపడానికి అతని అక్షరాలు దోహదం చేసిందని పేర్కొన్నారు. ఆయన కవిత్వాలు సమాజానికి ఆదర్శనీయమైనది, కవిగా, చిత్రకారుడిగా, ఫోటోగ్రాఫర్ గా చివరకంటూ సమాజం కోసమే తండ్లాడిన ప్రజాకళాకారుడు అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి ఒకటే రోజు కావడం యాదృచ్ఛికమే అయినా "మరణం నా చివరి చరణం కాదు" అని ఆయన చేసిన ధీరోదాత్త ప్రకటన ప్రతీ లక్ష్యసాధకుడికి స్ఫూర్తి నింపాలన్నారు. మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ.... అలిశెట్టి ప్రభాకర్ కవితలు అక్షర సత్యాలని, అలిశెట్టి ప్రభాకర్ కు ఎన్ని కష్టాలు, సమస్యలు ఎదురైనా తన దారి తప్పలేదన్నారు. ఆయనలాంటి స్వచ్ఛమైన సాహితీవేత్తలు అరుదుగా పుడుతారని తెలిపారు. జీవితాన్ని, కలాన్ని ప్రజల కోసమే ఉపయోగించారని కొనియాడారు. అలిశెట్టి ప్రభాకర్ లాంటి గొప్ప సాహిత్యవేత్త జగిత్యాలకు చెందిన వారు





కావడం మన అదృష్టమన్నారు. ఆయన రచించిన కవితలు జనాన్ని జాగృతం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ చెర్మెన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్స్ బొడ్ల జగదీష్, తోట మల్లికార్జున్, క్యాదాసు నవీన్, అడువాల జ్యోతి లక్ష్మణ్, దాసరి లావణ్య ప్రవీణ్, పద్మశాలి సంఘము అధ్యక్షులు గౌరీ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సంఘ సభ్యులు, ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



జనగామ జిల్లా చౌడారం కేజీబీవీ లో విద్యార్థినిలు వేసిన సంక్రాంతి ముగ్గులు వేసి అందరిని ఆకట్టుకున్నారు. ఎం. అక్షయ ( ఎం.పి.సి), సి.హెచ్. లక్ష్మిప్రసన్న (బై.పి.సి) బి. కృప (బై.పి.సి). పాల్గొన్న స్పెషల్ ఆఫీసర్ డి. రాణి, ఉపాద్యాయినులు కొట్టే శ్రీలత, ఆర్.రాధిక తదితరులు.

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత

**జనగామ జనవరి 12 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలోని మార్కెట్ యార్డ్లో ఒక ఇల్లు షటర్లో అక్రమంగా పిడిఎఫ్ బియ్యం ను నూకలుగా మార్చి ఎలాంటి అనుమానాలు లేకుండా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము లోని నూజివీడు కి తరలిస్తున్న ముఠాను పక్క సమాచారంతో గురువారం పట్టుకున్నట్లు డిసిఎస్ఓ ఎం. రోజా రాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... పక్క సమాచారంతో ఈ దాడులు నిర్వహించామని దాడుల్లో ఈ దాడుల్లో 500 బ్యాగులు, 17 బ్యాగ్ లో 8 క్వింటాల పిడిఎఫ్ బియ్యం, 268 క్వింటాల నూకలు,



పట్టుకున్నట్లు తెలిపారు. ఎవరికీ ఎలాంటి అనుమానాలు రాకుండా పిడిఎఫ్ నూకలుగా మార్చే సరఫరా చేస్తున్నట్లు గుర్తించినామని అందులో నూకలుగా మార్చే యంత్రాలు సామాగ్రి దానికి సంబంధించిన వస్తువులను గుర్తించి సీల్ చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో దొరికిన బియ్యాన్ని, నూకలు, జనగామ ఎమ్ ఎల్ ఎస్ పాయింట్ కి తరలించి లారీని పోలీస్ స్టేషన్ కు అప్పగించామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా పిడిఎఫ్ బియ్యం అక్రమంగా తరలిస్తే, అమ్మినిన, కొనుగోలు చేసిన పై విధంగా చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పిడిఎస్ బియ్యం నూకలు అక్రమ తరలింపులకు సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసిన తమకు తెలియజేయాలని రోజా రాణి అన్నారు. ఈ అక్రమ రవాణా లో భాగస్వాములైన కాసులమ్మ, నాగులు, లింగమూర్తి, వెంకటేష్, లపై క్రిమినల్ కేస్ నమోదు చేసి కలెక్టర్ కి నివేదిక అందించామని తెలిపారు. ఈ దాడుల్లో పౌర సరఫరాల డిప్యూటీ తాసిల్దార్స్ విజయ్ కుమార్, లక్ష్మీ నాయక్, దేవా తదితరులు పాల్గొన్నారు.

### సంక్రాంతి ముగ్గుల పోటీ సంబరాల్లో

## తెలంగాణ సాంస్కృతిక సారథి ప్రదర్శనలు

**జనగామ జనవరి 12 (ప్రజామంటలు):** తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు జనగామ జిల్లా టీఎస్జీవోస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీ సంబరాల్లో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ వారి సతీమణి, డిప్యూటీ కలెక్టర్ సతీమణి, డిప్యూటీ కలెక్టర్ డిఆర్డిఏ పిడి, జనగామ జిల్లా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు హాజరయ్యారు.



కలక్టరేట్ లో పనిచేసే ప్రతి ఉద్యోగిని ముగ్గు లేసి ముక్తులయ్యారు. ఈ కార్యక్రమానికి సాంస్కృతిక సారథి కళాకారులు టీం లీడర్ గట్టగల్ల సంజీవ, బానోత్ గణేష్, జనగామ శంకర్, గడిపే బాలయ్య, తిప్పర్తి శ్రీనివాసులు, చామంతి శ్రీనివాసులు, చిరంజీవి, గంటి హరిప్రసాద్ పాల్గొన్నారు.

## జాతీయ యువజన దినోత్సవం

**మల్లాపూర్ జనవరి 12 (ప్రజామంటలు):** 39వ జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్టాపూర్ నందు స్వామి వివేకానంద



యొక్క జీవిత విశేషాలను మరియు ఉపన్యాస పోటీలు ఏర్పాటు చేయడం జరిగింది. వారికి ప్రత్యేక బహుమతులు ఇవ్వడం జరింగింది.సందర్భంగా వివేకానంద ఫోటోను విద్యార్థి తొర్తి అక్షయ్ చాలా చక్కగా గీయగ వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బందరికంటి శ్రీనివాస్, ఉపాధ్యాయులు భాస్కర్ రాజేశం, మురళీధర్ సుధాకర్, సత్యనారాయణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

### బైక్ పై వచ్చి గొలుసును

## లాక్కెళ్లిన ఇద్దరు చైన్ స్నాచర్స్

**మల్లాపూర్ జనవరి 12 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండల్ మొగిలిపేట గ్రామంలో 12 1 2023 రోజున మధ్యాహ్నం చిట్యాల నర్సు 60 సంవత్సరాలు అను ఆమె కిరణా షాప్ నుంచి ఇంటికి వెళుతుండగా మార్గమధ్యంలో బైక్ పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఆమెను వెంబడించి మాటలు కలిపి మెడలో ఉన్న రెండు తులాల గొలుసును లాక్కెళ్ళడం జరిగింది సంఘటన స్థలానికి వెళ్లి సిఐ లక్ష్మీనారాయణ మల్లాపూర్ ఎస్ఐ నవీన్ సిసి ఫుటేజ్ ను పరిశీలించికేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఐ కోడింగ్ ప్రదర్శన కు రాష్ట్ర స్థాయి గుర్తింపు

**మహాదేవపూర్ జనవరి 12 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ప్రభుత్వ హై స్కూల్ విద్యార్థులు నిర్మల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ లో విద్యార్థులను మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఐ కోడింగ్ ప్రదర్శన లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు దేవిక, సాయి స్పందన లను వేదికపై ప్రశంసిస్తూనే, వారికి గైడ్ గా



వ్యవహరించిన ఉపాధ్యాయులు మడక మధు ను అభినందించారు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో రాణిస్తున్నందుకు గర్వపడుతున్నామని ఉపాధ్యాయులు చేస్తున్న కృషి ఫలితంగా విద్యార్థులు చదువులో రాణిస్తున్నారని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. ఉపాధ్యాయుల ప్రేరణ, తల్లిదండ్రుల ప్రోత్సాహం విద్యార్థులకు ఇదేవిధంగా ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై మరింత గౌరవం పెరుగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.



జనగామ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న రైల్వే స్టేషన్ ప్రభుత్వ పాఠశాలలో సంక్రాతి సంబరాల్లో భాగంగా రంగోలి కార్యక్రమం ఎస్.ఎఫ్.ఐ. మండల కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం ముఖ్యఅతిథి. పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు సందీప్ ఉపాధ్యక్షుడు లవకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, విద్యార్థులు.



జగిత్యాల జిల్లా బండలింగాపూర్ గ్రామంలో గోదాదేవి కల్యాణ మహోత్సవానికి హాజరైన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దంపతులు



మెట్‌పల్లి బస్ డిపోకు నూతనంగా మంజూరైన సూపర్ లగ్జరీ బస్సును ప్రారంభించిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

## భాష్యం హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**గుంతకల్ జనవరి 12 (ప్రజామంటలు):** పట్టణంలోని భాష్యం హై స్కూల్ లో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి







ముఖ్య అతిథిగా మరియు న్యాయ నిర్ణేతగా బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వనగుంది విజయలక్ష్మి పాల్గొన్నారు. ఇందులో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ భార్గవి మరియు బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వనగొంది విజయలక్ష్మి సమక్షంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఆసక్తికరంగా ముగ్గుల పోటీల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

తెలంగాణ జన సమితి పార్టీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గా జనగామ నర్సింగ్ ను నియమించిన టి.జె.ఎస్. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం



## సంద్రాల్లపల్లిలో స్వామి వివేకానంద జయంతి


**కొడిమ్యాల జనవరి 12 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల లోని ప్రాథమిక పాఠశాల సంద్రాల్లపల్లి లో స్వామి వివేకానంద 160 వ




జయంతి వేడుకలు ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి అధ్వర్య%శీ% లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకా నంద చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి మాట్లాడుతూ వివేకానంద 1863 జనవరి 12 న కలకత్తా లో జన్మించారని, ఆయన దేశానికి ఎన్నో సేవలు చేశారని, ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడువాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి, ఉపాధ్యాయులు స్వర్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీలో 200 మంది చేరిక

**గొల్లపల్లి జనవరి 12 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామంలో బహుజన్ సమాజ్ పార్టీ లో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో బడుగు బలహీన వర్గాల అందరికీ న్యాయం జరుగుతుందని ఆయన గురుకులాల సెక్రటరీగా పని చేసినప్పుడు ఎంతోమంది బహుజనులు మంచి మంచి చదువులు చదువుకున్నారని ఈ దేశంలోనే కాక అమెరికా లండన్ లాంటి దేశాలలో చదువుకున్నారని అలాంటి నాయకుడు రాజకీయంలోకి రావడం బహుజనులందరికి ఎంతో సంతోషకరమని శ్రీరాములపల్లి ప్రజలు విశ్వాసం వ్యక్తం చేశారు అదేవిధంగా నియోజకవర్గ ఇన్చార్జ్ నక్క విజయకుమార్ కూడా ఈ నియోజకవర్గానికి రావడం మా అదృష్టమని అభివర్ణించారు. తప్పకుండా బహుజన్ సమాజ్ పార్టీ కోసం మడిమ తిప్పకుండా పనిచేస్తామని మాట ఇచ్చారు. అనంతరం ధర్మపురి బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నక్క విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎంతో ఉన్నతమైన చదువులు చదివి మనకోసం పరితపిస్తున్న డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వెంట మనందరం ఉండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పూలే గారు కన్న కలలను సాకారం చేయాలని కోరారు ఇండియాలోనే అత్యున్నత చదువులు చదివి మన జాతుల కోసం బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ మరియు అగ్రవర్ణాల్లో ఉన్న పేదలు అందరు కూడా బాగుపడాలి అంటే ప్రభుత్వం ఉచిత విద్య ఉచిత వైద్యం ఇవ్వాలని అది కాకుండా ప్రజలను మభ్యపెట్టే పథకాలు తీసుకొచ్చి పబ్బం గడుపుతున్నారని అన్నారు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో ఉచిత విద్య ఉచిత వైద్యం కోసమే పని చేస్తామని హామీ ఇచ్చారు అణగారిన వర్గాలకు చదువు అందకపోవడం బట్టే రాజకీయాలు అర్థం కావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాలే, నాగరాజు, అరికెళ్ల నాగరాజు, బాలచంద్ర వర్మ ,అరకిల్ల సురేందర్,



మకిలి నవీన్, మోతే అజయ్, బాలే రతీష బాలే అరవింద్, బాలే విగ్నేష్ అఖిల నరేష్ ,మకిలి స్వామి బాలే ప్రసాద్, బాలే కరుణాకర్ ,బాలే కిరణ్ ,బాలే,అజయ్ అరకిల్ల విజయ్, ధర్మపురి నవీన్ ధర్మపురి రాజకుమార్, ధర్మపురి వంశీ ,ధర్మపురి అశోక్ కల్లపెల్లి సాయి, గజ్జల సాయి ఇంకా ఉదయ్, మోతే ప్రశాంత్ బాలే కమలేష్ ,బాలే లోకేష్ వర్మ, గజ్జల గణేష్, బాలే గంగాధర్, బాలే మహేష్, బాలే రాజశేఖర్, ప్రేమ్ కుమార్ మల్యాల నరేష్ ,శిలుముల వినోద్, రంజిత్, చిలుముల తిరుపతి ,మోతె కరుణాకర్, మోతే అంజి, కొత్తూరు వెంకటేష్, మోతె వర్ధన్, చిన్నబాబు, మకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ నెక్స్ జెన్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

### ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక

**హుజూరాబాద్ జనవరి 12 (ప్రజామంటలు):** హుజూరాబాద్ పట్టణంలోని విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను, అంబరాన్ని అంటే విధంగా గురువారం రోజున జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో, పాఠశాల మదర్స్ కి, పిల్లలకి రంగవల్లిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక- శ్రీనివాస్ ముగ్గుల పోటీలను ప్రారంభించారు. తదనంతరం మాట్లాడుతూ... విద్యార్థులు విద్యార్థి దశ నుంచి కష్టపడి చదవాలని, కన్న తల్లిదండ్రుల కోరికలు నెరవేర్చాలని, విద్యార్థి దశలో కష్టపడితేనే జీవితాంతం సుఖంగా ఉంటారని, చదువు చెప్పిన పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, క్రమశిక్షణతో మెలగాలని తెలిపారు. అలాగే పాఠశాల క్రమశిక్షణ విధానాన్ని అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను ముందు తరాలకు అందించడం కోసం ప్రతి సంవత్సరం జరుపుకుంటామని, పండగ సందర్భంగా విద్యార్థులు,



తల్లిదండ్రులు ఆరోగ్యంగా ఉండాలని కాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన భోగి మంటలు, గ్రామీణ వాతావరణం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన తల్లిదండ్రులకు, పిల్లలకు మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధికా బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గాంధీ ఆసుపత్రిలో ఘనంగా నేషనల్ యూత్ డే


**సికింద్రాబాద్ జనవరి 12 (ప్రజామంటలు):** స్వామి వివేకానంద 160వ జయంతి ఉత్సవాలను (నేషనల్ యూత్ డే) గాంధీ ఆసుపత్రిలో గురువారం ఘనంగా నిర్వహించారు. గాంధీ ఆసుపత్రి మెయిన్ బిల్డింగ్ ఆవరణలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజా రావు, టీజీజీడీఏ ప్రెసిడెంట్ ప్రొ. ఎస్. రాజేశ్వర్ రావులు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. స్వామి వివేకానంద చూపిన బాటలో నేటి యువత నడవాలని వారు ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజారావు, టీజీజీడీఏ ప్రెసిడెంట్ ప్రొ. ఎస్. రాజేశ్వర్ రావు, ఆర్.ఎం.వో లు డా.జయకృష్ణ,డాక్టర్లు వివేకానంద్, భన్సీలాల్, రామశౌరి, భువనేశ్వరి, జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు, పాల్గొన్నారు.



### మాజీ బీసీ కమిషన్ చైర్మన్ సామాజిక తత్వవేత్త బి.ఎస్. రాములు

# జిల్లా కేంద్రం జగిత్యాల సిటీ అభివృద్ధికి చేసిన కొన్ని సూచనలు

**జగిత్యాల జనవరి 12 ( ప్రజామంటలు):** కొత్త బస్టాండు నండి 8 కిలోమీటర్లు నగర పరిధి లోకి., పాత బస్టాండు నుండి 8 కిలో మీటర్లు నగర పరిధి లోకి తేవడం. అనగా పడమరన మేడిపల్లా తాటిపెల్లి. మధ్య నుండి కిష్టంపేట దాటి దుబ్బ రాజన్న దాటి గుల్ల పేట రోడ్ టీం అవతలికి నేషనల్ హైవే దాటించడం. తూర్పున శ్రీరాముల పల్లె సమీపం నుండి 4200 డబుల్ బెడ్ రూములకు తూర్పు దిక్కు నుండి సాగి మల్యాల రోడ్ సమీపంలో కలపడం. మల్యాల రోడ్ నుండి రామన్నపేట తాటి పెల్లి దాటి సాగడం. తారక రామ నగర్ , తోపాటు ఇపుడు కడుతున్న 4200 డబుల్ బెడ్ రూం ల ఇళ్ల వారికి ఉపాధికల్పనకు ఆ ప్రాంతంలో పారిశ్రామిక వాడ ఏర్పాటు చేయాలి. అలాగే మల్యాల రోడ్ రామన్న పేటనుండి తాటి పెల్లి మేడి పెల్లి తెనాలికి రైట్ సైడ్ ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటు చేయవచ్చు. చల్ గల్ వ్యవసాయ క్షేత్రం 200 ఎకరాలు పార్కులకు పారిశ్రామిక వాడలకు కొంత కేటాయించ వచ్చు. ఇటు తాటిపెల్లి నుండి నేషనల్ హైవే బైపాస్ దుబ్బరాజన్న దాటి గుల్ల పేట రోడ్ డాం అవతలికి మల్లించాలి. అలా దూరంగా వేసినపుడు జిల్లా కేంద్రం గా అభివృద్ధి చెందుతుంది. మెడికల్ కాలేజీని లక్మిదేవిపల్లి పెంబట్ల వైపు లేదా జాప్తాపురం వైపు స్థిర పరచాలి. పాత బస్టాండ్ నుండి కనీసం 8 కిలో మీటర్లు అవతల రింగు రోడ్లు పారిశ్రామిక వాణిజ్య కేంద్రాలు, అటు కొత్త బస్టాండ్ నుండి 8 కిలో మీటర్లు అవతల మల్యాల రోడ్ ఇవతలి నుండి రింగ్ రోడ్ బైపాస్లు వేసినప్పుడు జగిత్యాల సిటీ వేగంగా అభివృద్ధి చెందుతుంది. మీ ఆలోచనలు పంచుకోగలరు. మూడు లక్షల జనాభా దాటి 5 లక్షల జనాభా నగరంగా ఎదగడానికి ఆలోచించగలరు. లింగంపేట మల్యాల రైల్వే స్టేషన్లు వాటి సమీపంలో జన సాంద్రత పెరగడానికి ప్రణాళికలు అవసరం.



### జాతీయ స్థాయి సైన్స్ ఫెయిర్‌కు

# ఎంపిక అయిన విద్యార్థిని అభినదించిన విద్యాధికారి

**లక్షెట్టిపేట జనవరి 12 (ప్రజామంటలు):** మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలంలోని గుడ్ షెపర్డ్ పాఠశాలలో చదువుచున్న విద్యార్థి కందుల ఖుషింద్ర వర్మ బీ (10 వ తరగతి) జాతీయ స్థాయి -ఇన్స్పైర్ మానక్ అవార్డు కు సెలక్ట్ కాగా ఈరోజు ఆ విద్యార్థిని స్థానిక మండల విద్యాధికారి కే. రవీందర్ అభినదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ నెల 9 నుండి 11 వరకు నిర్మల్ లో జరిగిన 10వ రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలో పాల్గొని మన జిల్లా నుండి జాతీయ స్థాయిలో పాల్గొనేందుకు అర్హత సాధించటం చాలా గర్వించదగ్గ విషయం అని అన్నారు. రోజు రోజుకు సాంకేతిక రంగం వేగంగా అభివృద్ధి చెదుతుంది కాబట్టి ప్రతి అంశాన్ని శాస్త్రీయంగా ఆలోచించి దానికి తగిన విదంగా ప్రాజెక్ట్స్ తయారు చేసి భవిష్యత్తు లో బాల మేధావులుగా అభివృద్ధి చెందాలని సూచించారు. అదేవిధంగా ఈ ఇన్స్పైర్ పోటీలు పిల్లల్లో దాగివున్న సృజనాత్మకతను గుర్తించటానికి, నూతన ఆవిష్కరణలు పెంపొందించటానికి దోహదపడుతాయి అని అన్నారు. ఈ డ్రైనేజ్ మరియు రోడ్డు క్లీనింగ్ యంత్రం నమూనా మున్సిపాలిటీ లో పనిచేస్తున్న వర్కర్స్ కు చాలా ఉపయోగకరంగా ఉంటుంది అని అన్నారు. డ్రైనేజ్, రోడ్డుపైన ఉన్న చెత్తను చేతితో ముట్టకుండ ఈ



యంత్రం సహాయంతో తొలగించడం వలన వారికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉంటుంది అని అన్నారు. ఈ స్పూర్తితో జాతీయ స్థాయిలో కూడా రాణించి మన జిల్లాకు మంచి పేరు తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ వై. శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సెభాస్టియన్, గైడ్ టీచర్ రమేష్ డైరెక్టర్స్ గౌతమ్, ప్రవీణ్, సిఆర్పి రవి మరియు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో స్వామి వివేకానంద మరియు అలిశెట్టి ప్రభాకర్ జయంతి మరియు వర్ధంతిని ఛైర్మన్ మరియు స్టూడెంట్ తో కలిసి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా. గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్. పాల్గొన్న గ్రంథాలయ స్టాప్ శకుంతల, అనిల్, విద్యార్థిని, విద్యార్థులు



## ముందస్తు సంక్రాంతి సంబరాలు, ముగ్గుల పోటీలు

**జగిత్యాల జనవరి 12 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని ఎస్.ఎస్.ఎస్.ఎం. డి.జి. హైస్కూల్ లో గురువారం ముందస్తు సంక్రాంతి



సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు గాలిపటాలు ఎగరవేశారు. సంక్రాంతి పాటలకు అనుగుణంగా నృత్యాలు చేశారు. పాఠశాల సంక్రాంతి సంబరాలతో పండుగ వాతావరణం సంతరించుకుంది. హరిదాసుల కీర్తనలు, విద్యార్థుల కేరింతలతో సంబరాలు అంబరాన్నంటాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం, పోషకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విజ్ డమ్, విద్యా భారతి విద్యా సంస్థలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**కొడిమ్యాల జనవరి 12 ( ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని విజ్ డమ్ విద్యా భారతి విద్యాసంస్థలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బుధవారం







రోజున విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విద్యార్థినిలు రంగురంగులతో చాలా అందంగా ముగ్గులు వేశారు. అదేవిధంగా గురువారం పల్లెల్లో జరిగే విధంగా ముందస్తు సంక్రాంతి సంబరాలను అందంగా ముగ్గులు వేసి భోగి మంటలు పెట్టి, చిన్నారి విద్యార్థిని విద్యార్థులపై భోగి పళ్ళు పోసి ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏలేటి మమతా నరసింహారెడ్డి పాఠశాల యాజమాన్యం దీకొండ అశోక్, ఇక్బాల్ ఖాన్, వార్డు సభ్యులు దీకొండ చంద్రశేఖర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి డా. సుగుణాకర్ రాజు చేయూత

**జనగామ జనవరి 12 (ప్రజామంటలు):** రఘునాథపల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో ఇటీవల యువకుడు ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే.. గురువారం భైరగొని సత్యనారాయణ పద్మ గౌడ్ దంపతుల చిన్న కొడుకు భైరగొని నజీర్ గౌడ్ ఆత్మహత్య చేసుకోవడంతో ఆ కుటుంబ సభ్యులను జనగామ జిల్లా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్



సుగుణాకర్ రాజ్ పరామర్శించి నజీర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులు అర్పించి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... యువకులు ఎవరు కూడా ఆత్మవిశ్వాసంతో బ్రతుకాలే కానీ ఆత్మహత్యలు ఎవరు చేసుకోవద్దని, తల్లిదండ్రులకు అండగా వుండాలి కానీ వారికి కడుపుకోత మిగిలించొద్దని కోరారు. అన్ని వేళలో ప్రజలకు అండగా నిలుస్తానని ఆయన భరోసా కల్పించారు.

## జనగామలో వివేకానంద 160వ జయంతి ఉత్సవాలు

**జనగామ జనవరి 12 (ప్రజామంటలు):** వివేకానంద 160 వ జయంతిని పురస్కరించుకొని వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఎస్సార్ ఐటిఐ కాలేజీలో వివేకానంద జయంతి ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ




సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధి దొంతుల శేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ గుజ్జుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... సాంస్కృతిక జాతీయ భావాన్ని ఆధ్యాత్మిక చింతనను వివేకానందుడు తనదైన నిర్వచనంతో హిందూ ధర్మంలోని అపోహలను తొలగించి జాతీయ భావం దేశభక్తి తో హిందూ ధర్మాన్ని మిలితం చేసి చెప్పిన విధానం ప్రపంచ దృష్టిని ఆకర్షించిందన్నారు. మానవసేవనే మాధవసేవ వంటి ఎన్నో హిందుత్వ మూలాలను చెప్పడంలో హిందుత్వం అంటే ద్వేషంతో నిండే హృదయాలను సైతం హిందూ ధర్మం యొక్క గొప్పదనం చెప్పి మెప్పించారు. ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ళ మహేష్, జివికి పెల్లి సత్యనారాయణ, ప్రమోద్, చిక్కుడు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద

**న్యాయవాది జాజాల రమేష్**

**ధర్మపురి జనవరి 12 (ప్రజామంటలు):** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మండలంలోని నేరేళ్ళ గ్రామంలో వివేకానంద విగ్రహానికి న్యాయవాదులు జాజాల రమేష్, ఒరగంటి చంద్రశేఖర్, బీసీ నేత పురంశెట్టి సుధాకర్, యువజన సంఘం నేత బొంకంటి లిట్టు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... యువతకి స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద అని ప్రతి తరానికి ఆయన మార్గం ఆదర్శం, ఆచరణీయంని అన్నారు. జాతి నిర్మాణం కోసం యువశక్తి మార్గం సుగమం చేయాలని, యువతను అన్ని రంగాల్లో నిష్ణాతులను చేస్తూ వారిని ప్రోత్సహించు మార్గాలను సూచించాలన్నారు. ప్రస్తుత నేటి తరుణంలో యువత తమ పరిజ్ఞానాన్ని, వృత్తి నైపుణ్యాలను , విషయ పరిజ్ఞానంపై సానపెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. "మిణుగురు పురుగు తనలో ఉన్న కాస్తంత వెలుగును కూడా లోకానికి పంచాలని చూస్తుందని అందుకే మనలో ఉన్న కొంత విజ్ఞాన మైనా ఇతరులకు పంచినప్పుడే దానికి సార్థకత" యువత నేటి నుంచి సేవాభావం మరియు వారి వారి జీవిత లక్ష్యాలను నిర్దేశించుకొవచ్చని, ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు నిరంతరం కృషి చేయాలన్నారు. యువత ఉన్నతంగా ఆలోచించడం అలవాటు చేసుకుంటే మనకు మనమే మార్గదర్శకులుగా అవుతామన్నారు. స్వామి వివేకానంద మార్గంలో నడవాలని జాతీ నిర్మాణం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు.



## నేషనల్ యూత్ డే, బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ను ప్రారంబించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల జనవరి 12 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి అధ్వర్యంలో నేషనల్ యూత్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను ప్రారంబించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం లో విద్య వైద్యం పై ప్రత్యేక శ్రద్ధ ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి కారణం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మెడికల్ కాలేజీ కి మొట్ట మొదటి పర్మిషన్ జగిత్యాల కు వచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో బీద బడుగు బలహీవర్గాల పిల్లల కోసం గురుకులాల ఏర్పాటు. రాష్ట్రంలో ప్రతి విద్యార్థికి ఫీజు రీయింబర్స్మెంట్ ద్వారా ఉచిత విద్య. జగిత్యాలలో మెడికల్ కాలేజీ ఏర్పాటు ద్వారా వైద్య విద్యార్థులకు ఎంతగానో ఉపయోగం.స్థానిక వైద్య విద్యార్థులు సైతం ఇక్కడ సీటు పొందడం చాలా సంతోషం. స్వామీ వివేకానంద భారత సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పారని ప్రతి విద్యార్థి వివేకానందుని అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ కిషోర్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి మంచాల కృష్ణ, సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, కె.వేణుగోపాల్, రోటరీ, ఆపి సభ్యులు ఎవిఎల్ ఎన్ చారి, ఎన్. రాజు, టివి సూర్యం, చైతన్య కళాశాల యాజమాన్యం ముసిపట్ల రాజేందర్, మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ జనగణన కుల గణన తేల్చాలి

**జనగామ జనవరి 12 (ప్రజామంటలు):** బీసీ జనగణన కుల గణన తేల్చాలని బీసీ హక్కుల సాధన సమితి జనగామ జిల్లా అధ్యక్షులు మంగళంపల్లి జనార్దన్ అన్నారు. గురువారం బీసీ హక్కుల సాధన సమితి బచ్చన్నపేట మండల సమావేశం దండుగుల ఐలయ్య అధ్యక్షత వహించగా జనార్ధన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ ల ఆదాయంతో ప్రభుత్వాలు నడుపుతూ బీసీల జనగణన తేల్చకుండా కాలయాపన చేస్తున్నాయని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ 8 ఏండ్లలో లక్షల కోట్లు అప్పులు చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలు అమ్ముతూ దేశాన్ని దివాళా తీపిస్తూ దేశంలోని ఏడు లక్షల పైన చిన్న పరిశ్రమలు మూత పడ్డాయని ప్రభుత్వ అధికారులు చెబుతున్నారన్నారు. ప్రజలపై అధిక ధరలు పెంచుతూ సామాన్యులను రోడ్డున పడేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ జనగణన తేల్చాలని లేనిచో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దర్శనం వెంకటేష్, బంటు పాండు, ప్రతాప్, రాపెల్లి శాంతియ్య పాల్గొన్నారు.



# వివేకానందుని జీవితం యువతకు ఆదర్శం

**అసిస్టెంట్ ప్రొఫెసర్ సాయి మధుకర్**

**గొల్లపల్లి జనవరి 12 (ప్రజామంటలు):** స్వామి వివేకానంద జీవితం నేటి యువతకు ఆదర్శమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ సాయి మధుకర్ విద్యార్థులకు సూచించారు. ఆయన పయనించిన బాటను విద్యార్థులు ఎంచుకోవాలన్నారు. స్వామి వివేకానంద జన్మదిన పురస్కరించుకొని గొల్లపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు . భారతదేశ ఉన్నత్యాన్ని, గొప్పదనాన్ని ప్రపంచ దేశాలకు స్వామి వివేకానంద చాటి చెప్పాడని కొనియాడారు. అనేక దేశాలు వివేకానందుని జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని పరిపాలన కొనసాగిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కేశెట్టి తిరుపతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రేమిడి మల్లారెడ్డి, కళాశాల అధ్యాపకులు వెంకట కృష్ణారెడ్డి, ప్రసాద్, తిరుపతి రెడ్డి, తిరుపతి, బాలరాజు, శ్రీనివాస్, రాంప్రసాద్, రాజకుమార్, నాగలక్ష్మి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## బడి బయట పిల్లలను గుర్తించి బడిలో చేర్పించిన సిఆర్పి లు

**హుజూరాబాద్ జనవరి 12 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం కరీంనగర్ జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో బడి బయట పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించేందుకు తుమ్మనపల్లి గ్రామ శివారులోని ఇటుక బట్టీల ప్రాంతంలో బడి బయట పిల్లల సర్వేను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా చత్తీస్ ఘడ్ నుంచి వలస వచ్చిన కార్మికుల యొక్క పిల్లలను నలుగురిని బడి బయట పిల్లలను గుర్తించి వారిని గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో సి అర్ పి లు చేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయులు ఏం. శోభారాణి, డి.దయాకర్ గారజిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల సముదాయ క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ గుండా రాజిరెడ్డి, మాదం రవిబాబు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.













జగిత్యాల పట్టణం లోని శాతవాహన యు.పి.ఎస్. వాణి నగర్ లో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి పండుగలో ఉత్సాహంగా హరిదాసు వేషధారణలో పాల్గొన్న అలిశెట్టి కాత్యా, స్కూల్ నిర్వాహకులు వనమాల రజని గంగాధర్, పోషకులు, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయినీలు





## వెంకిర్యాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**జనగామ జనవరి 12 (ప్రజామంటలు):** జనగామ జిల్లా వెంకిర్యాల ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి రంగవల్లుల పోటీలు దోహదపడతాయని , సంక్రాంతి అందరి జీవితాలలో వెలుగు నింపాలని ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని, సూర్యుడు మకర రాశిలో ప్రవహించే కాలాన్ని ఉత్తరాయణ పుణ్యకాలంగా తెలుగు ప్రజల పెద్ద పండుగ సంక్రాంతి అని, ఆరుగాలం శ్రమించిన పంట తమ చేతికి వచ్చాయని ఆనందంతో రైతులు అందరితో పంచుకునే పండుగ సంక్రాంతి అని, ఈ సందర్భంగా భోగి మంటలు, బొమ్మల కొలువు, పొంగలి, చిన్నపిల్లలకు భోగి పండ్లు పోశారు. అంగన్వాడి వాళ్లు అందరికీ పిండి వంటలు ప్రధానం చేశారు. ఈ పండుగ ఆధ్యాత్మికతతో పాటు మానవ సత్సంబంధాలు సాహర్దమూ పండుగల సత్సంప్రదాయాల్లో కలిసి ఉంటుందని ,మన ప్రతి సంప్రదాయం వెనుక అనేక అర్థాలు, అంతర్థాలు రహస్యాలు ఉంటాయని, వాటి విలువలను తెలుసుకొవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గాలిపటాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్, గ్రామ సర్పంచ్ కీర్తి లక్ష్మి నర్సయ్య, విద్యాకమిటి చైర్మన్ తాళ్ళపల్లి అశోక్ గౌడ్, ఉపాధ్యాయులు నల్లా లలిత, బి. విద్యారాణి, బి.భాగ్య లక్ష్మి, సిహెచ్. జగదాంబ, ఆర్. స్వరూప, ఆయాలు ఏలేంద్ర, లక్ష్మి, ఆశా వర్కర్లు భాగ్య లక్ష్మి, యమున విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విజేతలు సాయి శ్రీజ, విషిత, అక్షయ, ఉమేష్ లకు బహుమతులు అందజేశారు.





సహస్ర కిడ్స్ వరల్డ్ లో మాతృమూర్తులకు రంగవల్లు పోటీలు. విజేతలకు ముఖ్యఅతిథి వందన శివలింగయ్య బహుమతులు ప్రధానం. పాల్గొన్న ప్రిన్సిపల్ సమత.

## కష్టజీవి కన్నీళ్లే ఇంకు చుక్కలుగా కవిత్వం సృజించిన కవి అలిశెట్టి ప్రభాకర్

**జనగామ జనవరి 12 (ప్రజామంటలు):** కష్టజీవి కన్నీళ్లే ఇంకుచుక్కలుగా కవిత్వం సృజించిన గొప్ప ప్రజాకవి,అక్షర సూర్యుడు అలిశెట్టి ప్రభాకర్ అని జనగామ కవి హృదయం సాహిత్య వేదిక అధ్యక్షులు పెట్లోజు సోమేశ్వరాచారి అన్నారు. జనగామ రచయితల సంఘం ఆధ్వర్యంలో గురువారం జనగామ గ్రేయిన్ మార్కెట్ ప్రాంతంలో గల జరసం కార్యాలయంలో ప్రజాకవి అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి సభకు జరసం అధ్యక్షులు అయిలా సోమనర్సింహా చారి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సోమేశ్వరాచారి మాట్లాడుతూ తన జీవితకాలం ప్రజల పక్షాన నిలబడి అసమానతుల సమాజంపై ఎక్కుపెట్టిన కవిత్వం రాసిన కవి అలిశెట్టి ప్రభాకర్ అన్నారు. కష్టజీవుల కన్నీళ్లే ఇంకు చుక్కలుగా నింపుకొని వారి బాధలను సూటిగా సమాజం మీదికి ఎక్కుపెట్టిన పొట్టి కవితల గట్టికవి అలిశెట్టి ప్రభాకర్ అన్నారు. ఈ సమావేశంలో మొదటగా జరసం కవులు అలిశెట్టి ప్రభాకర్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జరసం ప్రధాన కార్యదర్శి ఆకుల వేణుగోపాలరావు, జి.వై. గిరి ఫౌండేషన్ చైర్మన్ జి కృష్ణ, తెలంగాణ సాహితీ జనగామ సాంబరాజు యాదగిరి, శ్రీ శ్రీ కళావేదిక జనగామ జిల్లా అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్, కవి హృదయం ప్రధాన కార్యదర్శి గడ్డం మనోజ్ కుమార్ గౌడ్, శ్రీ శ్రీ కళావేదిక ప్రధాన కార్యదర్శి కొట్టే శ్రీలత, జరసం కోశాధికారి అంబాల శివనాథ్ గౌడ్, శ్రీరామోజు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.





తెలుగు బాప్టిస్ట్ చర్చి నిడిగొండ, సంఘ కాపరి పాస్టర్ ప్రసాద్ తేజ మానవతా ధృక్పథంతో ప్రతి వారం బీదలు అనాధలకు జనగామ లోని రైల్వే స్టేషన్ బస్టాండ్ ప్రాంతాలలో ఒకపూట అన్నదానం.

# క్రమశిక్షణకు మారుపేరుగా నిలువాలి

**తహశీల్దార్ గుజ్జుల రవీందర్ రెడ్డి**

**పిల్లలపై తల్లి దండ్రుల పర్యవేక్షణ అవసరం-సి.ఐ. శ్రీనివాస్**

**తల్లిదండ్రుల గుర్తింపు తీసుకురావాలి -ఎంపిడిఓ సునీత**

**ఎల్కతుర్తి జనవరి 12 (ప్రజామంటలు):** విద్యార్థులు క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచినప్పుడే సమాజంలో గుర్తింపు వస్తుందని తహశీల్దార్ గుజ్జుల రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అల్టిట్యూడ్ పాఠశాలలో స్వామి వివేకనందుని 161వ జయంతి వేడుకలను పురస్కరించుకుని విద్య వినయ మహోత్సవ కార్యక్రమాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓపెన్ హౌజ్ నిర్వహించిన అనంతరం తల్లి తండ్రులకు విద్యార్థులు పాద పూజ చేసి పాదాభివందనాలు చేసుకున్నారు. దీంతో తల్లి తండ్రులతో పాటు పలువురు కన్నీటి పర్వాంతమైయ్యారు. అనంతరం తహశీల్దార్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.... ఉద్యోగ రీత్యా ఎంత ఎత్తుకు ఎదిగిన తల్లి తండ్రులను విస్మరించవద్దన్నరు. ప్రతి రోజు కన్నవారిని స్మరించుకున్నకే మీ దినచర్య చేపట్టాలన్నారు. సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ....పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలపై అవగాహన కల్గి ఉండాలన్నారు. సెల్ ఫోన్ వినియోగం వల్ల చెడును మార్గాల వైపు వెళుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ సునీత, ఎంఈఓ రవీందర్, పాఠశాల కరస్పాండెంట్ పుస్కురి కార్తిక్ రావు, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, ఆచార్య రమేష్ గురు బృందం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లదండ్రులు తదితరులు పాల్గొన్నారు.






## ఎన్ఎసి సెంటర్ వద్ద అసంఘటిత కార్మికుల కొరకు రూపొందించిన ఈ శ్రమ పథకం

**ఎల్కతుర్తి జనవరి 12 (ప్రజామంటలు):** దామెర గ్రామంలో ఈ సినిమా పథకం యొక్క ప్రయోజనాలను జిల్లా కార్మిక నాయకులు వనపర్తి రాజకుమార్ వివరించారు. ఈ సినిమా పోర్టల్ లో చేరిన ప్రతి అసంగటిత కార్మికునికి 12 అంకెలుగల గుర్తింపు కార్డు వస్తుందని తెలియదు ఈ కార్డు ఉంటేనే ప్రభుత్వం అందించే అన్ని రకాల సామాజిక భద్రత పథకాలు వివిధ సంక్షేమాను ప్రతి కార్మికుడికి ఒక సంవత్సరం పాటు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన్ పిఎంఎస్‌బివై క్రింద రూపాయలు రెండు లక్షల ప్రమాద బీమా మరణ సహాయం అంగవైకల్యం బీమా ఉచితంగా కల్పించడం జరుగుతుందని సూచించారు కార్యక్రమంలో నాకు శిక్షణ నిర్వాహకులు బి. అనంతరెడ్డి కే. శ్రీనివాస్ కార్మిక సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ యొక్క ఈ సినిమా కార్డు పూర్తిగా ఉచితంగా నమోదు చేస్తారు అని మీకు దగ్గరలో ఉన్న ఆర్కే ఆన్లైన్ సెంటర్ లో ఉచితంగా నమో ప్రక్రియ నడుస్తుందని తెలిపారు.



## రిక్షా కార్మికుల ఇండ్ల స్థలాల సమస్యలపై ఈనెల 17న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

**జనగామ జనవరి 12 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలోని బాణాపురం రైల్వే ట్రాక్ పక్కన మూడు ఎకరాల స్థలాన్ని రిక్షా కార్మికులకు గత 20 సంవత్సరాల క్రిందట రిక్షా కార్మికులకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చారని,ఇంత వరకు స్థలాలను చూపియకుండా మౌలిక వసతులు కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ఇప్పుడైనా స్థలాలు చూపించి మూడు లక్షలు లోన్ ప్రభుత్వం ఇవ్వాలని మోకు కనక రెడ్డి డిమాండ్ చేశారు. జనగామ పట్టణంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో గురువారం రిక్షా కార్మికుల సమావేశం సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా మోకు కనక రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.... ఈనెల జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మంగళవారం 17న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సుంచు విజేందర్, భూక్య చందు నాయక్, పట్టణ కమిటీ సభ్యులు బాల్న వెంకట మల్లయ్య, రిక్షా కార్మికుల నాయకులు ఎండి మునీర్, ఆశయ, వేణు, యాదగిరి, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కష్ట పడి చదివి ఉన్నత స్థానంలో ఉండాలి

**ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు**

**మెట్ పల్లి జనవరి 12 (ప్రజామంటలు):** మెట్ పల్లి లో నరేంద్ర జూనియర్ కాలేజీ లో జరిగినటువంటి కార్యక్రమంలో ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు మాట్లాడుతూ.... విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో ఉండాలని కొరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. మెట్ పల్లి పట్టణంలో ని వై కన్వెన్షన్ హాల్ లో నరేంద్ర జూనియర్ కళాశాల విద్యార్థుల ఫోప్ ఫీస్తా 23 అనే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సత్ప్రవర్తన తో చదివి తల్లిదండ్రులకు గురువులకు పేరు ప్రఖ్యాతలు తేవాలన్నారు. అంతకు ముందు మెట్ పల్లి సిఐ లక్ష్మీ నారాయణ, మెట్ పల్లి ఎసై శ్యామ్ రాజ్ హాజరై మాట్లాడుతూ.... చిన్ననాటి నుండే మంచి అలవాట్లను అలవర్చుకోవాలని ఏకాగ్రతతో చదివి సమాజంలో ఉన్నతంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థుల నృత్య ప్రదర్శనలుతో సభ ప్రాంగణం ఉల్లాసంగా ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మున్సిపల్ వైస్ ఫార్మట్స్ చంద్రశేఖర్, ఎంపీపీ సాయి రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ వై. వి. రావు, డైరెక్టర్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ప్రతినిదులు, అధికారుల కృషితో కంటి వెలుగు విజయవంతం

**ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.**

**జగిత్యాల జనవరి 12 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ శుభమస్తు కన్వెన్షన్ లో కంటి వెలుగు రెండవ విడత సన్నాహక సమావేశంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కంటి వెలుగు చాలా గొప్ప కార్యక్రమం. ప్రజా ప్రతినిదులు,అధికారుల కృషితో కంటి వెలుగు విజయవంతం అవుతుంది. ప్రజాప్రతినిదులు, అధికారులకు మంచి అవకాశంగా భావించి సేవా చేసే అవకాశం ముఖ్యమంత్రి కల్పించారు. ప్రపంచంలోనే అత్యధిక గుడ్డి వారు భారత దేశం లోనే ఉన్నారు. రాష్ట్రంలో 30 లక్షల కంటి అద్దాలు సిద్దంగా ఉన్నాయి. గతంలో కోటి మందికి పైగా చికిత్స లు అందించాము. కంటి వెలుగు రెండవ దశలో ఆర్డర్ పై కంటి అద్దాలు సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్ సి) వారికి బార్ కోడ్ మరియు ఇంటి నెంబర్ తో సహా రావడం జరుగుతుంది. జగిత్యాల పట్టణం లో 6 టీమ్ వార్డు లో సేవలు అందించే విధంగా ఏర్పాటు చేశామని అన్నారు. కంటి వెలుగు రెండవ దశ గిన్నిస్ బుక్ లో ఎక్కే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు కో ఆర్డినేటర్ జైపాల్ రెడ్డి, కమిషనర్ డా. నరేష్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, డిఈ రాజేశ్వర్, మెప్మా ఏఓ శ్రీనివాస్, వైద్యులు,కౌన్సిలర్ లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# అలరించిన అందమైన రంగవల్లికలు

**కృష్ణవేణి స్కూల్ లో ముగ్గుల పోటీలు**

**సికింద్రాబాద్ జనవరి 12 ( ప్రజామంటలు):** సికింద్రాబాద్ భోలక్ పూర్ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో గురువారం సంక్రాంతి ఉత్సవాలను కన్నుల పండువగా నిర్వహించారు. ఈసందర్భంగా స్కూల్ ఆవరణలో నిర్వహించిన రంగవల్లికల పోటీల్లో చిన్నారి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడ పాల్గొని, అందమైన ముగ్గులను వేశారు. చిన్నారి విద్యార్థులు తెలుగుదనం ఉట్టి పడేలా సాంప్రదాయ దుస్తులను ధరించి సంక్రాంతి వేడుకల్లో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలిచారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు మాట్లాడుతూ.... మన సంస్కృతి, సాంప్రదాయలు, పండుగల విశిష్టతల గురించి .పిల్లలకు ఎప్పటికప్పుడు వివరించాల్సిన బాధ్యత మన పెద్దలపై ఉందన్నారు. స్టూడెంట్స్, వారి ప్యారెంట్స్ ను భాగస్వామ్యం చేస్తూ స్కూల్ లో ప్రతి పండుగను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామన్నారు. ముగ్గుల పోటీల్లో ఫస్ట్ ప్రైజ్ సరిత, సెకండ్ భార్గవి,థర్డ్ శరణ్య, తో పాటు కన్సోలేషన్ ప్రైజ్ లను అనిత, స్రవంతి లు గెలుచుకోగా, విజేతలకు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.






**మెట్ పల్లి అంబెద్కర్ స్టేడియం అభివృద్ధికి 50 లక్షల రూపాయలు మంజూరు. త్వరలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మారనున్న స్టేడియం రూపురేఖలు.**

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com